# BEHOLD HE COMETH
# ఇదిగో ప్రభువు త్వరలో రానైయున్నారు

What is the truth?
John 18:38
**PART 1.**

Thy word is truth.
John 17:17
**PART 1.**


## ఈ ప్రచురణ గురించి

ప్రపంచంలో అనేక క్రైస్తవ సంఘములు ఉన్నవి. ఈ సంఘ సంస్థలన్ని బైబిలును నమ్ముతున్నాయని మరియు బైబిలునే బోధిస్తున్నాయని చెబుతున్నాయి. ఇవన్ని కొన్ని సిద్ధాంతపరమైన వ్యత్యాసాల్ని కలిగి ఉన్నాయి. ఇవన్ని మానవుడు కల్పించిన కొన్ని ఆచారాల్ని బోధిస్తున్నాయి.

ప్రపంచ సంఘముల నిర్వాహక సభ మరియు ఇతర సంఘ సంస్థలు కొన్ని సామాన్య విశ్వాసములను ఆధారము చేసుకొని అన్ని సంఘాల్ని ఐక్యపర్చాలని ఎన్నో సంవత్సరములుగా ప్రయత్నాలన్నీ చేస్తున్నాయి. ఈ రోజు వరకు ఈ ప్రయత్నాల్ని సంపూర్ణ విజయాన్ని సాధించలేక పోయాయి.

## బైబిలు బోధను అనుసరించి

ఈ చిన్న పుస్తకం క్రైస్తవ జీవితానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలను తెలియజేస్తున్నది. అంతే కాకుండా ఇది భవిష్యత్తులో జరిగే సంభవాలను గురించి చదువవలసిన ప్రవచనాలను కూడా కలిగి ఉంది. ప్రకటన 13:11-18 లోని ప్రవచనం మనకు తెలియజేయునది ఏమనగా అమెరికా సంయుక్త రాష్ట్రాలు స్వేచ్ఛ మరియు స్వాతంత్ర దేశంగా అవతరిస్తుందని, అది ప్రజలయొక్క ప్రజల వలన మరియు ప్రజల కొరకైన ప్రభుత్వంగా ఉంటుందని, పోపులేని సంఘము మరియు రాజులేని ప్రభుత్వంగా ఉంటుందని, అయితే ఇక్కడ అశ్చర్యమేమిటంటే అది ఘట సర్పము వలె మాట్లాడుతున్నది. మరణించినవారు ఆత్మలై మాట్లాడు దురను వాదనలను మరియు అసత్యపు సిద్ధాంతములను అబద్ధాన్ని లేక అసత్యాన్ని నమ్మే విధంగా ప్రజలను మోసం చేస్తుంది; మరియు




దేవుడే సబ్బాతును శనివారము నుండి వారములో మొదటి రోజైన ఆదివారానికి మార్చారని చెబుతుంది. ప్రజా పరిషత్తు అమెరికా సంయుక్త రాష్ట్రాల రాజ్యాంగ శాసనమును మార్చాలని అధికారయుతంగా ఒత్తిడి తెస్తుంది, ఆదివారపు చట్టాన్ని అమలు పర్చుతుంది. ఈ చట్టాన్ని అతిక్రమించిన వారిని మొదట జరిమానాతోను, చెరసాలలో వేయుట ద్వారాను చివరిగా మరణము ద్వారాను శిక్షిస్తుంది. బైబిలు దానిని "మృగము యొక్క ముద్ర" అని పిలుస్తుంది. ప్రపంచములోని దేశాలన్ని ఈ చట్టాన్ని అమలు పరుస్తాయని గ్రహించగలము.

## ఈ యుగానికి సంబంధించిన

ఈ విపత్కరమైన సంకట స్థితి అతి త్వరలో మధ్యరాత్రి దొంగ ఏ విధంగా ఆశ్చర్యాన్ని గొలిపే విధంగా దొంగతనాన్ని చేస్తాడో అదే రీతిలో ఇది కూడా సంభవించనైయుంది. యావత్తు ప్రపంచము సబ్బాతునా చరించువారు మరియు ఆదివారము నాచరించువారు అను రెండు తరగతులుగా విభజించబడబోతోంది.

ప్రియ చదువరీ, ఈ చిన్న పుస్తకము మీ జీవితములో సరియైన తీర్మానాలను తీసుకునేందుకు ఉపయోగప డేలాగున మీకు అందించబడుతోంది. యేసుక్రీస్తు ప్రభువు రెండవ రాకడలో నిత్య జీవము ప్రసాదించబడే ఆ సమయము ఆసన్నమవనైయుండగా నీవు అందుకు సిద్ధపడగలవు. దీనికి సంబంధించిన అంశాల్ని క్షుణ్ణంగా తెలుసుకొన గోరినచో చివరి పుటలో గల చిరునామాకు వ్రాయండి.

## బైబిలు పఠనము యొక్క విలువ

బైబిలు దేవుని మూలముగానైనదని బైబిలే దానికి ఋజువుగా ఉంది. బైబిలు మనసులోనున్న ప్రశ్నలకు లేదా హృదయ వాంఛలను తృప్తిపరచునంతగా మరొక ఏ గ్రంథము తృప్తిపరచలేదు. అది ప్రతి యుగానికి మరియు ఈ యుగానికి సంబంధించిన జీవిత పరిస్థితులకు అనుగుణంగా అన్వర్తింపగలదిగా ఉంటుంది. మరియు మనసును ఉత్తేజపరచు మరియు ఆత్మను పావనము చేయు జ్ఞానమును కలిగియున్నది

బైబిలులో సజీవముగల దేవుని ప్రత్యక్షతను మనము కలిగియుంటాము. విశ్వాసము వలన దానిని మనము పొందితే జీవితాన్ని మార్చివేయగల శక్తి పరిశుద్ధ గ్రంథములో ఉన్నది. దాని చరిత్రంతటిలో దేవుని హస్తము దానిపై ఉంది మరియు ఇది యావత్తు ప్రపంచానికోసము భద్రపరచబడినది.

దేవుని వాక్యముతో ఏర్పరచబడిన ఈ ప్రపంచము చివరి సువార్త సమస్త మానవాళికి అందించేందుకు, పాపపు పాలనను అంతమొందించేందుకు మరియు ప్రభువు తన మహిమతో రెండవ సారి వచ్చేందుకు సిద్ధము చేయవలసి ఉన్నది. "మరియు ఈ రాజ్య సువార్త సకల జనములకు సాక్ష్యార్థమై లోకమంతటను ప్రకటింపబడును, అటు తర్వాత అంతము వచ్చును." మత్తయి 24:14.

బైబిలు ఏ శతృత్వము లేనిదిగాను మరియు మార్గమును చూపించునదిగాను ఉంది. అది నమ్ముట యందు నిమ్మళమైన సమాధానాన్నిస్తుంది. మరియు భవిష్యత్తునందు నిలకడైన నిరీక్షణను అనుగ్రహిస్తుంది. జీవితంలోని గొప్ప సమస్యలను మరియు విధి నిర్ణయతను పరిష్కరించి పవిత్ర జీవితమునకు సహనము కలిగి ఉండేందుకు మరియు మంచి జీవితమును జీవించేందుకు పురికొల్పుతుంది. అది దేవుని కొరకు ప్రేమతో ధైర్యంగా నిలబడేందుకు మరియు హింసను, విషమ పరిస్థితులను ఎదుర్కొనేందుకు మన ఆత్మను బలపర్చుతుంది.

## లేఖనము యొక్క ప్రయోజనము

"దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము, ఖండించుటకును, తప్పుదిద్దుట కును నీతియందు శిక్ష చేయుటకును, ప్రయోజనకరమై యున్నది."

2తిమోతి3:16,17.

బైబిలును ఆవిధంగా ఇచ్చుటలో దేవుని ఉద్దేశమేమిటి?

దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండాలి.

ఎవరి వలన మనుష్యులు ఆదేశించబడి యున్నారు? ఆ విధంగా ఎవరు దేవుని కొరకు మాట్లాడారు?

"ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి". 2పేతురు1:21.

ఏ ఉద్దేశము కొరకు లేఖనములు వ్రాయబడియున్నవి?

"ఏలయనగా ఓర్పువలనను లేఖనముల వలనను ఆదరణము వలనను మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమందు వ్రాయబడిన వన్నియు మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడి యున్నవి." రోమా15:4

లేఖనములు పఠించు విషయములో క్రీస్తు ఏమని చెప్పారు?

"లేఖనములయందు మీకు నిత్య జీవనము కలదని తలంచుచు వాటిని పరిశోధించుచున్నారు, అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి." యోహాను5:39.

దేవుని మాటల యందు యెషయా విశ్వాసము ఎంత స్థిరమైనదిగా ఉంది?

"గడ్డి ఎండిపోవును దాని పువ్వు వాడిపోవును మన దేవుని వాక్యము నిత్యము నిలుచును." యెషయా 40:8.

క్రీస్తు తన పునరుద్ధానము తర్వాత తన శిష్యులపై ఏ గొప్ప ఆశీర్వాదాన్ని ప్రసాదించారు?

"అప్పుడు వారు లేఖనములు గ్రహించునట్లుగా ఆయన వారి మనస్సును తెరచి." లూకా24:45.

## దేవుని వాక్యము యొక్క శక్తి

లేఖనాలతో శిష్యులకు ఎంతో పరిచయము ఉన్నప్పటికి వాటిని గ్రహించలేనందుకు వారిని క్రీస్తు ఎలా గద్దించారు?

"అందుకు యేసు - లేఖనములను గాని దేవుని శక్తి గాని ఎరుగక మీరు పొరబడుచున్నారు" మత్తయి 22:29.

ఎవరు ధన్యులని యేసు చెప్పారు?

"ఆయన, అవునుగాని దేవుని వాక్యము విని దానిని గైకొనువారు మరి ధన్యులని చెప్పెను." లూకా 11:28.

తప్పుడు బోధ వలన ఎలాంటి ఆరాధన ఉద్భవిస్తుంది?

"ఈ ప్రజలు తమ పెదవులతో నన్ను ఘన పరచెదురుగాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది; మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించు చున్నారు." మత్తయి 15:9.

కడవరి దినాలలో ఏ సిద్ధాంతాల వలన కొంతమంది తప్పుడు మార్గములో నడిపించబడతారు?

"అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికులు వేషధారణ వలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నారు." 1తిమోతి4:1, 2పేతురు2:1

మనుష్యులు తమ చెవులను వేటివైపు తిప్పుదురు?

"ఎందుకనగా జనులు హితబోధను సహింపక దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమ కొరకు పోగు చేసికొని సత్యమునకు చెవి ఇయ్యక కల్పనా కథల వైపునకు తిరుగు కాలము వచ్చును." 2తిమోతి4:3-4.

ఏ సిద్ధాంతమైనను దానిలోని సత్యాన్ని మనము ఎలా నిర్ణయించగలము?

"సమస్తమును పరీక్షించి మేలైన దానిని చేపట్టుడి." 1థెస్సలో5:21.

లేఖనములను నమ్మువారికి అవి ఏమి చేయగలవు?

"విశ్వాసము ద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధ లేఖనములను బాల్యము నుండి నీవెరుగుదువు గనుక నీవు నేర్చుకొని రూఢియని తెలిసికొన్నవి యెవరి వలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలిసికొని వాటియందు నిలకడగా ఉండుము." 2తిమోతి3:15.

మనము దేనివలన పరిశుద్ధ పర్చబడాలి?

"సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము; మీ వాక్యమే సత్యము." యోహాను 17:17

యేసు శిష్యులు ఎవరు? సత్యాన్ని పొందిన వారిని ఆ సత్యము ఏ కృపగల పనిని వారికి కలిగిస్తుంది?

"కాబట్టి యేసు తనను నమ్మిన యూదులతో మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులై యుండి సత్యమును గ్రహించెదురు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును." యోహాను8:31,32

దేవుని వాక్యము యొక్క స్వభావము ఏమిటి?

"ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులు గల ఎటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి ప్రాణాత్మలను కీళ్ళను మూలుగను విభజించునంతగా హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది." హెబ్రీ4:12.

విశ్వాసులు దేని వలన సుద్దీకరించబడుదురు?

"నేను మీతో చెప్పిన మాటను బట్టి మీరిప్పుడు పవిత్రులైయునారు." యోహాను15:3.

యౌవనస్థులు దేనిచేత తమ నడత శుద్ధిపరచుకొందురు?

"మీ వాక్యమును బట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుటచేతనే గదా?" కీర్తనలు119:9.

## ప్రార్థన యొక్క ప్రాధాన్యత

కీర్తనలు వ్రాసిన దావీదు దేవుని ఎలా సంబోధించాడు?

"ప్రార్థన ఆలకించు ప్రభువా, సర్వశరీరులు మీ యొద్దకు వచ్చెదరు". కీర్తనలు 65:2.

అవసరమైన ఆశీర్వాదాలు ఏ షరతుల ననుసరించి మనకు వాగ్దానము చేయబడినవి?

"అడుగుడి మీకియ్యబడును, వెదకుడి మీకు దొరకును, తట్టుడి మీకు తీయబడును. అడుగు ప్రతివాడును పొందును, వెదకు వానికి దొరకును, తట్టువానికి తీయబడును." మత్తయి 7:7,8.

గమనిక:ప్రార్థనయనగా స్నేహితునకు హృదయము ను విప్పి మాట్లాడునట్లు దేవునికి హృదయాన్ని విప్పి మాట్లాడుట. ప్రార్థన దేవునిని మార్చదు కాని; అది మనల్ని మార్చుతుంది. మరియు దేవునితో మనకున్న సంబంధాన్ని మార్చివేస్తుంది. అది మనల్ని ఆశీర్వాద బాటలో పెడుతుంది. అలాంటి పరిస్థితిలో దేవుడు మనకు అనుగుణంగా మరియు మన విన్నపములను క్షేమకరంగా ఉండునట్లు దయచేయును.

ఏ నియమము ననుసరించి కీర్తనలు వ్రాసిన దావీదు మన ప్రార్థనలు దేవుడు వినరని అంటున్నాడు?

"నా హృదయములో నేను పాపమును లక్ష్యము చేసిన యెడల ప్రభువు నా మనవిని వినకపోవును." కీర్తనలు66:18; యెషయా 59:1-2; యాకోబు4:3 చూడుము.

ఎవరి ప్రార్థనలు హేయమని సలోమోను అంటున్నాడు?

ధర్మశాస్త్రము వినబడకుండా చెవిని తొలగించుకొనువాని ప్రార్థన హేయము. సామెతలు 28:9

ఎవరి కొరకు ప్రార్థించాలని క్రీస్తు మనకు బోధించారు?

"నేను మీతో చెప్పునదేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయండి." మత్తయి5:44.

శోధనను మనము ఎలా తప్పించుకొనగలము?

"మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగా ఉండి ప్రార్థన చేయండి" మత్తయి 26:41

ఎవరి కొరకు ప్రార్థించాలని క్రీస్తు మనకు బోధించారు?

"నేను మీతో చెప్పునదేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయండి." మత్తయి5:44.

ఒకడు పొందుటకు ఎలా అడగాలి?

"అయితే అతడు ఏమాత్రమును సందేహింపక విశ్వాసముతో అడుగవలెను; సందేహించువాడు గాలిచేత రేపబడి యెగిరిపడు సముద్ర తరంగమును పోలియుండును." యాకోబు1:6-7 మార్కు11:24 చూడుము.

గమనిక:ప్రార్థన విశ్వాసి చేతిలో

పరలోకపు ధనాగారము తెరుచు తాళపు చేవి వంటింది. అక్కడ విస్తారమైన, అసంఖ్యాకమైన, పటుత్వము గు నిధులు దాచబడి ఉన్నవి."

**దేనికొరకు మనము కనిపెట్టుకొని యుండాలని ఉపదేశించబడియున్నాము?**

"అయితే అన్నిటి అంతము సమీపమైయున్నది. కాగా మీరు స్వస్థబుద్ధిగలవారై ప్రార్థనలు చేయుటకు మెలకువగా ఉండుడి." 1పేతురు4:7.

**ఎంత తరచుగా మనము ప్రార్థించాలి?**

"యెడతెగక ప్రార్థన చేయుడి." 1థెస్సలొ5:17.

"నిరీక్షణ గలవారై, ప్రార్థనయందు పట్టుదల కలిగియుండుడి." రోమా12:12.

## సృష్టి మరియు సృష్టికర్త

**భూమ్యాకాశములను ఎవరు సృజించారు?**

"ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను." ఆదికాండము1:1

**దేనివలన దేవుడు ఆకాశములను మరియు భూమిని ఉనికిలోనికి తెచ్చారు?**

"యెహోవా వాక్కుచేత ఆకాశములు కలిగెను ఆయన నోటి ఊపిరిచేత వాటి సర్వసమూహము కలిగెను. సముద్రము జలములను రాశిగా కూర్చువారు ఆయనే. లోకులందరు యెహోవాయందు భయ భక్తులు నిలుపవలెను. భూలోక నివాసులందరు ఆయనకు వెరవవలెను. ఆయన మాట సెలవియ్యగా దాని ప్రకారమాయెను. ఆయన ఆజ్ఞాపింపగానే కార్యము స్థిరపరచబడెను." కీర్తనలు33:6-9.

**ఎవరి ద్వారా దేవుడు సమస్తమును సృజించారు?**

"ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవి యు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవి గాని, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను, ప్రధానులైనను అధికారములైనను, సర్వమును ఆయన యందు సృజించబడెను, సర్వమును ఆయన ద్వారాను ఆయనను బట్టియు సృజించబడెను." కొలొస్స1:16; యోహాను1:3 హెబ్రీ1:1-2.

**భూమిని సృజించుటలో దేవుని ఉద్దేశమేమిటి?**

ఆకాశములకు సృష్టికర్తయగు యెహోవాయే దేవుడు. ఆయన భూమిని కలుగజేసి దాని సిద్ధపరచి స్థిరపరచెను. నిరాకారముగా నుండునట్లు ఆయన దాని సృజింపలేదు. నివాస స్థలమగునట్లుగా దాని సృజించెను. యెషయా45:18

**నివాసులను ఎట్లు ఏర్పరచియున్నారు?**

"దేవుడైన యెహోవా నేలమట్టితో నరుని నిర్మించి వాని నాశికారంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను." ఆదికాండము2:7.

**మనుష్యుడు ఎవరి స్వరూపములో సృజింపబడియున్నాడు?**

"దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను." ఆదికాండము1:27.

**సమస్తము క్రీస్తు ద్వారా సృజింపబడెను.**

"ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవి యు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవి గాని, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను, ప్రధానులైనను అధికారములైనను, సర్వమును ఆయన యందు సృజించబడెను, సర్వమును ఆయన ద్వారాను ఆయనను బట్టియు సృజించబడెను. ఆయన అన్నింటికంటె ముందుగా ఉన్నవారు; ఆయనే సమస్తమునకు ఆధారము సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు; ఆయనకు అన్నింటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము, ఆయన ఆదియై యుండి మృతులలో నుండి లేచుటలో ఆది సంభూతుడాయెను." కొలిస్స1:16-18.

**విశ్వాసిని మార్చగలది సృజింపగల శక్తియని ఏ లేఖనము స్పష్టంగా తెలియజేయుచున్నది?**

"మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై మనము క్రీస్తుయేసునందు సృష్టింపబడిన వారమై ఆయన చేసిన పనియైయున్నాము." ఎఫెసీ2:10

## పాపము యొక్క ఆరంభము

**క్రీస్తుకు మరియు సాతానుకు మధ్యగల పోరాటమును (యుద్ధము) ఏ విధంగా వర్ణించబడియున్నది?**

"అంతట పరలోకమందు యుద్ధము జరిగెను. మిఖాయేలును అతని దూతలును అఘట సర్పముతో యుద్ధము చేయవలెనని యుండగా ఆ ఘట సర్పమును దాని దూతలును యుద్ధము చేసిరి గాని గెలువ లేకపోయిరి. గనుక పరలోకమందు వారికిక స్థలము లేకపోయేను. కాగా సర్వలోకమును మోసపుచ్చుచు అపవాదియనియు సాతాననియు పేరుగల ఆది సర్పమైన ఆ మహాఘట సర్పము పడద్రోయబడెను. అది భూమి మీద పడద్రోయబడెను; దాని దూతలు దానితో కూడ పడద్రోయబడిరి." ప్రకటన12:7-9.

గమనిక:ఈ యుద్ధము పరలోకమందు ప్రారంభమై మరియు భూమిమీద కొనసాగు చున్నది.

**ఎవరితో పాపము ఆరంభమైనది?**

అపవాది మొదటి నుండి పాపము చేయుచున్నాడు. గనుక పాపము చేయువాడు అపవాది సంబంధి; అపవాది యొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను." 1యోహాను3:8.

**సాతానుడు ఎప్పటినుండి హంతకుడాయెను?**

మీ తండ్రియగు అపవాది సంబంధులు; మీ తండ్రి దురాశలు నెరవేర్చగోరుచున్నారు. ఆదినుండి వాడు నరహంతకుడై యుండి సత్యమందు నిలిచినవాడు కాడు; వానియందు సత్యమే లేదు; వాడు అబద్ధమాడునప్పుడు తన స్వభావము అనుసంరించియే మాటలాడును; వాడు అబద్ధికుడును అబద్ధమునకు జనకుడునైయున్నడు. యోహాను 8:44.

**సాతానుడు ఎప్పుడునూ పాపిగా ఉండెనా?**

నీవు నియమింపబడిన దినము మొదలుకొని పాపము నీయందు కనబడు వరకు ప్రవర్తన విషయములో నీవు యదార్థ వంతుడవుగా ఉంటివి. యెహెజ్కేలు 28:15.

**పాపమునకు సాతాను మరియు అతడి దూతలు మూలమని అందుకు వారు బాధ్యులని క్రీస్తు చేసిన ఏ ఇతర ప్రస్తావన తెలియజేస్తుంది?**

"అప్పుడాయన యెడమవైపున ఉండు వారిని చూచి శపింపబడినవారలారా, నన్ను విడిచి అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచబడిన నిత్యాగ్నిలోనికి పోవుడి." మత్తయి25:41

**సాతానుకు మరియు క్రీస్తుకు గల తేడా**

"నీ సౌందర్యము చూచుకొని నీవు గర్వించిన వాడవై, నీ తేజస్సు చూచుకొని నీ జ్ఞానమును చెరుపుకొంటివి, కావున నేను నేలను పడవేసెదను, రాజులు చూచుచుండగా నిన్ను హేళనకప్పగించెదను." యెహెజ్కేలు25:17. నేను ఆకాశమున కెక్కి పోయెదను దేవుని నక్షత్రములకు పైగా నా సింహాసనమును హెచ్చింతును. ఉత్తర దిక్కుననున్న సభాపర్వతము మీద కూర్చుందును, మేఘము మండలము మీది కెక్కుదును. మహోన్నతునితో నన్ను సమానునిగా చేసి కొందును అని నీవు మనస్సులో అనుకొంటివిగదా! యెషయా14:13-14.

**ఇదే సమయములో దు:ఖము ప్రపంచమునకు ఎందుకు ప్రకటించబడింది?**

"అందుచేత పరలోకమా, పరలోక నివాసులారా, ఉత్సహించుడి; భూమి, సముద్రమా మీకు శ్రమ, అపవాది తనకు సమయము కొంచెమే అని తెలిసికొని బహుక్రోధము గలవాడై మీ యొద్దకు దిగివచ్చియున్నాడ ని చెప్పెను." ప్రకటన12:12. "సాతాను మెరుపువలె ఆకాశమునుండి పడుట చూచితిని." లూకా10:18

## మనుష్యుడు పడిపోవుట

**పాపము మరియు మరణము ఎప్పుడు ప్రంచములోనికి ప్రవేశించినవి?**

"ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, అలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను." రోమా5:12.

**పాపియైన కయీనును దేవుడు**

**ఏమాటలతో శపించారు?**

"నీవు సత్క్రియ చేసినయెడల తలనెత్తుకొనవా? సత్క్రియ చేయనియెడల వాకిట పాపము పొంచియుండును; నీ యెడల దానికి వాంఛకలుగును నీవు దానిని ఏలుదువనెను. కయీను తన తమ్ముడైన హేబెలుతో మాటలాడెను. వారు పొలములో ఉన్నపుడు కయీను తన తమ్ముడైన హేబెలు మీదపడి అతనిని చంపెను. యెహోవా-నీ తమ్ముడైన.... కావున నీ తమ్ముని రక్తమును నీ చేతిలో నుండి పుచ్చుకొనుటకు నోరు తెరచిన యీ నేలమీద ఉండకుండ, నీవు శపింపబడినవాడవు." ఆదికాండము4:7-11

**మొదటి హత్య ఫలితంగా ఏ అదనపు శాపము వచ్చియున్నది?**

నీవు నేలను సేద్యపరుచునప్పుడు అది తన సారమును ఇక మీదట నీకియ్యదు; నీవు భూమిమీద దిగులుపడుచు దేశదిమ్మరివై యుందువనెను." ఆదికాండము4:12.

**భూమికి మరియు మొక్కలకు ఏ శాపము వచ్చినది?**

ఆయన ఆదాముతో నీవు నీ భార్యమాట విని తినవద్దని నేను నీకాజ్ఞాపించిన వృక్షఫలములు తింటివి గనుక నీ నిమిత్తము నేల శపింపబడియున్నది; ప్రయాసముతోనే నీవు బ్రతుకు దినములన్నియు దాని పంటతిందువు. అది ముండ్ల తుప్పలను గచ్చపొదలను నీకు మొలిపించును." ఆదికాండము3:17-18.

**పాపము యొక్క జీతమేమిటి?**

"పాపము వలన వచ్చు మరణము." రోమా6:23 "నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను." ఆదికాండము2:17 "పాపముచేయు వాడెవడో వాడే మరణమునొందును." యెహెజ్కేలు 18:4.

**పాపమనగా ఏమిటని ప్రకటించబడినది?**

"పాపముచేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును. ఆజ్ఞాతిక్రమమే పాపము." 1యెహాను 3:4.

**పాపము నిరూపితమయినప్పుడు ఏమి జరుగుతుంది?**

"దురాశ గర్భము ధరించి పాపమును కనగా పాపము పరిపక్వమై మరణమును కనును." యకోబు1:15. విశ్వాసము మూలము కానిదేదో అది పాపము." రోమా14:23.

గమనిక:దేవునియందు మనకు విశ్వాసము లేనిచో మనము దేవునికి అవిధేయులమై ధర్మశాస్త్రాన్ని అతిక్రమిస్తాము.

## పాపము యొక్క ఫలితము

**పాపము యొక్క కడవరి పర్యవసానము లేక ఫలితము ఏమి?**

"దురాశ గర్భము ధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమై మరణమును కనును." యాకోబు1:15

**ఈ శిక్షను మనుష్యుడెలా తప్పించుకొనగలడు?**

"ఏలయనగా పాపము వలన వచ్చు జీతము." మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్యజీవము. రోమా6:23

## రక్షకుని యొక్క అవసరత

**ఎవరికి ఈ కృపావరము ఇయ్యబడుతుంది?**

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను." యోహాను 3:16.

**కృపావరము ఎట్లు పొందవచ్చును?**

"ఆయనయందు విశ్వాసముంచు వానికి తీర్పు తీర్చబడదు; విశ్వసింపనివాడు దేవుని అద్వితీయ కుమారుని నామమందు విశ్వాసముంచలేదు గనుక వానికి ఇంతకు మునుపే తీర్పు తీర్చబడెను." యోహాను 3:18.

"తన్ను ఎందరంగీకరించిరో వారందరికి అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను." యోహాను1:12.

## పాపమనగా నేమి?

**బైబిలు పాపమునెలా వర్ణించుచున్నది?**

"పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును. ఆజ్ఞాతిక్రమమే పాపము. పాపములను తీసివేయుటకై ఆయన ప్రత్యక్షమాయెనని మీకు తెలియును; ఆయనయందు పాపమేమియు లేదు." 1యోహాను3:4-5

**బుద్ధి పూర్వకంగా చేయు పాపము యొక్క ఫలితమేమిటి?**

"మనము సత్యమును గూర్చి అనుభవజ్ఞానము పొందిన తరువాత బుద్ధిపూర్వకముగా పాపము చేసినయెడల పాపములకు బలి ఇకను ఉండదుగాని న్యాయపు తీర్పుకు భయముతో ఎదురుచూచుటయు, విరోధులను దహింపబోవు తీక్షణమైన అగ్నియు నికను ఉండును.." హెబ్రీ10:26,27-29.

## దేవుని (చట్టము) ధర్మశాస్త్రము

**దేవుడు తన ధర్మశాస్త్రాన్ని తన ప్రజలకు ఎట్లు ప్రకటించారు?**

"యెహోవా ఆ అగ్ని మధ్యనుండి మీతో మాటలాడెను. మాటల ధ్వని మీరు వింటిరిగాని యే స్వరూపమును మీరు చూడలేదు. స్వరము మాత్రమే వింటిరి. మరియు మీరు చేయవలెనని ఆయన విధించిన నిబంధనను అనగా పది ఆజ్ఞలను మీకు తెలియజేసి రెండు రాతి పలకల మీద వాటిని వ్రాసెను." ద్వితీయోప 4:12-13. సంఖ్యాకాండము 9:13-14 కూడా చూడండి. పది ఆజ్ఞల కొరకు నిర్గమ 20:1-17 చూడండి.

**ఈ ఆజ్ఞలు ఎలా విపులముగా ఉన్నాయి?**

"ఇదంతయు వినిన తరువాత తేలిన ఫలితార్థమిదే, దేవునియందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడల ననుసరించి నడుచుచుండవలెను. మానవకోటికి ఇదియే విధి" ప్రసంగి 12:13.

**దేవుని ధర్మశాస్త్రము యొక్క స్వభావమేమిటి?**

"కాబట్టి ధర్మశాస్త్రము పరిశుద్ధమైనది, ఆజ్ఞకూడా పరిశుద్ధమైనదియు, నీతి గలదియు, ఉత్తమమైనదియునై యున్నది." రోమా 7:12. ధర్మశాస్త్రము ఆత్మ సంబంధమైనదని యెరుగుదుము. అయితే నేను పాపమునకు అమ్మబడి శరీర సంబంధినై యున్నాను." రోమా 7:12-14

**సీనాయి పర్వతముపై మాట్లాడబడిన మరియు వ్రాయబడిన పది ఆజ్ఞల ధర్మశాస్త్రము క్రైస్తవునికి స్వేచ్ఛాయుతమైన చట్టమని ఏది చూపిస్తోంది?**

"ఎవరైనను ధర్మశాస్త్రమంతయు గైకొనియు ఒక ఆజ్ఞ విషయములో తప్పిపోయిన యెడల, ఆజ్ఞలన్నింటి విషయములో అపరాదియగును. వ్యభిచరింపవద్దని చెప్పినవాడు నరహత్య చేయవద్దనియు చెప్పెను. గనుక నీవు వ్యభిచరింపక పోయినను నరహత్య చేసినయెడల ధర్మశాస్త్ర విషయములో అపరాధివైతివి. స్వాతంత్ర్యము ఇచ్చు నియమము చొప్పున తీర్పు పొందబోవు వారికి తగినట్టుగా మాటలాడుడి:అలాగుననే ప్రవర్తించుడి" యాకోబు 2:10-12.

**ఒకడు దేవుని యెరిగినచో ఆయన ఆజ్ఞలను కాపాడడా?**

"ఆయనను ఎరిగియున్నానని చెప్పుకొనుచు, ఆయన ఆజ్ఞలను గైకొననివాడు అబద్ధికుడు; వానిలో సత్యము లేదు." యోహాను 2:14.

**సహోదరులను మనము ప్రేమిస్తున్నామని మనము ఎలా తెలుసుకొనగలము?**

"మనము దేవుని ప్రేమించుచు ఆయన ఆజ్ఞలను నెరవేర్చువారమైతిమా దేవుని పిల్లలను ప్రేమించుచున్నా మని దానివలననే యెరుగుదుము" యోహాను 5:2.

**దేవుని ప్రేమ యనగానేమి?**

"మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట." 1యోహాను 5:3.

**క్రీస్తు తన తండ్రి ఆజ్ఞలను ఎలా పాటించారు?**

"నేను నా తండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమయందు నిలిచియున్న ప్రకారము మీరును నా ఆజ్ఞలు గైకొనినయెడల నా ప్రేమయందు నిలిచియుందురు." యోహాను 15:10.

**క్రీస్తునందు నిలిచియున్నానని చెప్పుకొనువాడు ఎలా నడుచుకోవాలి?**

"ఆయనయందు

నిలిచియున్నవాడనని చెప్పుకొనువాడు ఆయన ఎలాగునడుచు కొనేనో అలాగే తానును నడుచుకొన బద్ధులై ఉన్నారు. మన మాయన యెందున్నామని దీని వలన తెలుసుకొనుచున్నాము." యోహాను 2:6.

**ధర్మశాస్త్రము యెడల తన వైఖరి ఏమిటని యేసు చెప్పారు?**

"ధర్మశాస్త్రమునైను ప్రవక్తల వచనములైనను కొట్టివేయవచ్చితినని తలంచవద్దు. నెరవేర్చుటకేగాని కొట్టివేయుటకు నేను రాలేదు." మత్తయి 5:17.

**ధర్మశాస్త్రము యొక్క స్థిరత్వము గురించి ఆయన ఏమి చెప్పారు?**

"ఆకాశమును భూమియు గతించిపోయిననే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరు వరకు దానినుండి యొక పొల్లయినను ఒక సున్నయైనను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను." మత్తయి 5:18.

**క్రైస్తవుని ప్రవర్తన విషయంలో దేవుడు ఎంత ఖచ్చితంగా ఉంటున్నారు?**

ఎవడైనను ధర్మశాస్త్రమంతయు గైకొనియు, ఒక ఆజ్ఞ విషయంలో తప్పిపోయిన యెడల, ఆజ్ఞలన్నింటి విషయంలో అపరాధియగును." యాకోబు 2:10-12.

## ధర్మశాస్త్రము మరియు సువార్త

**ధర్మశాస్త్రము యొక్క ఉద్దేశ్యమేమిటి?**

"ఏలయనగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలమూలముగా ఏ మనుష్యుడును ఆయన దృష్టికి నీతిమంతుడని తీర్చబడడు; ధర్మశాస్త్రమువలన పాపమనగా ఎట్టిదో తెలియబడుచున్నది." రోమా 3:20.

**సువార్త ఏమైయున్నదని ప్రకటించబడియున్నది?**

"సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి మొదట యూదునికి గ్రీసు దేశస్థునికి కూడా రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియైయున్నది." రోమా 1:16.

**నూతన నింబంధనలో యేసు క్రీస్తు ఏమి వాగ్దానము చేస్తున్నారు?**

"ఈయనయైతే ఇప్పుడు మరియెక్కువైన వాగ్దానములను బట్టి నియమింపబడిన మరి యెక్కువైన నిబంధనలకు మధ్యవర్తియై యున్నారు. గనుక మరి శ్రేష్ఠమైన సేవకత్వము పొందియున్నారు." హెబ్రీ 8:6 "ఆ దినములైన తరువాత ఇశ్రాయేలు ఇంటివారితో నేను చేయబోవు నిబంధన యేదనగా వారి మనస్సులో నా ధర్మవిధులను ఉంచెదను వారి హృదయముల మీద వాటిని వ్రాయుదును. నేను వారికి దేవుడనై యుందును వారు నాకు ప్రజలై యుందురు." హెబ్రీ 8:10.

**శరీరానుసారమైన మనస్సు దేవునికి ఎందుకు విరోధము?**

"ఏలయనగా శరీరానుసారమైన మనస్సు దేవునికి విరోధమైయున్నది; అది దేవుని ధర్మశాస్త్రమునకు లోబడదు, ఏ మాత్రమును లోబడనేరదు" రోమా 8:7.

**క్రీస్తు సహాయము లేకుండా మనుష్యుడు తనంతట తాను ధర్మశాస్త్రమును నెరవేర్చగలడా?**

"ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నాయందు నిలిచి యుండునో నేను ఎవనియందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు. యోహాను 15:5. రోమా 7:14-19 చూడండి.

**ఎవరు పరలోక రాజ్యములో ప్రవేశించునని ప్రభువు చెప్పారు?**

"ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును" మత్తయి 7:21

**దేవుని ఆజ్ఞలను పురస్కరించుకుని మనుష్యులెట్లు ఎంచబడుదురు?**

"కాబట్టి ఈ ఆజ్ఞలలో మిగుల అల్పమైన యొక దానినైనను మీరి, మనుష్యులకు అలాగున చేయ బోదించువాడెవడో వాడు పరలోక రాజ్యములో మిగుల అల్పుడనబడును; అయితే వాటిని గైకొని బోధించువాడెవడో వాడు పరలోక రాజ్యములో గొప్పవాడనబడును." మత్తయి 5:19.

**ధర్మశాస్త్రమును యెరిగియుండియు మానవుడు పాపమునందు కొనసాగగలడా?**

"అలాగైన ఏమందుము? కృప విస్తరింపవలెనని పాపమందు నిలిచియందుమా? అట్లనరాదు, పాపము విషయమై చనిపోయిన మనము ఇక మీదట ఎలాగు దానిలో జీవించుదుము?" రోమా 6:1,2.

**క్రియల మూలముగా నీతిమంతులుగా తీర్చబడే నిరీక్షణను ఏ లేఖనము ఖండించుచున్నది?**

"ఏలయనగా ధర్మశాస్త్రసంబంధమైన క్రియల మూలంగా ఏ మనుష్యుడును ఆయన దృష్టికి నీతిమంతుడని తీర్చబడడు; ధర్మశాస్త్రము వలన పాపమనగా ఎట్టిదో తెలియబడుచున్నది. రోమా 3:20.

**క్రీస్తునందు విశ్వాసులు దేనిని బట్టి నీతిమయులుగా తీర్చబడుదురు?**

"కాబట్టి నమ్మువాడు ఆయన కృపచేతనే, క్రీస్తు యేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నాడు." రోమా 3:24.

**ఆరు మరియు ఏడు ఆజ్ఞల విషయములో ఏ ఆధ్యాత్మిక వివరణను క్రీస్తు ఇచ్చారు?**

నరహత్య చేయవద్దు; నరహత్య చేయువాడు విమర్శకు లోనగునని పూర్వికులతో చెప్పబడిన మాట వీరు విన్నారు గదా. నేను మీతో చెప్పునదేమనగా - తన సహోదరుని మీద కోపపడు ప్రతివాడు విమర్శకు లోనగును. తన సహోదరుని చూచి వ్యర్థుడా అని చెప్పువాడు మహాసభకు లోనగును. ద్రోహీ అని చెప్పువాడు నరకాగ్నికి లోనగును" మత్తయి 5:21,22. వ్యభిచారము చేయవద్దని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా, నేను మీతో చెప్పునదేమనగా ఒక స్త్రీని మోహపు చూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసిన వాడగును" మత్తయి 5:27,28.

**క్రీస్తుయొక్క శ్రమలు క్రీస్తు శ్రమలు అనుభవించటానికి పిలువ బడియున్నారని ప్రవక్త చెప్పాడు.**

"అతడు దౌర్జన్యము నొందెను. బాధింపబడినను అతడు నోరు తెరువలేదు. వధకు తేబడు గొఱ్ఱెపిల్లయు బొచ్చు కత్తిరించువాని యెదుట గొఱ్ఱెయు మౌనముగా నుండునట్లు అతడు నోరు తెరువలేదు. అన్యాయపు తీర్పు నొందినవారై అతడు కొనిపోబడెను. అతడు నా జనుల యతిక్రమమునుబట్టి మొత్తబడెనుగదా. సజీవుల భూమిలో నుండి అతడు కొట్టివేయబడెను. అయినను అతని తరమువారిలో ఈ సంగతి ఆలోచించిన వారెవరు?" యెషయా 53:7,8.

**క్రీస్తు పొందబోవు అవమానము ఆయనకు ముందుగనే తెలిసియున్నదా?**

"ఆయన తన పండ్రెండు మంది శిష్యులను పిలిచి ఇదిగో యెరూషలేమునకు వెళ్ళుచున్నాము; మనుష్య కుమారుని గూర్చి ప్రవక్తల చేత వ్రాయబడిన మాటలన్నియు నెరవేర్చబడును. ఆయన అన్యజనుల కప్పగించబడును. వారు ఆయనను అపహసించి, అవమానపరచి, ఆయన మీద ఉమ్మివేసి, ఆయనను కొరడాలతో కొట్టి చంపుదురు. మూడవ దినమున ఆయన మరల లేచునని చెప్పెను." లూకా 18:31-33

**సిపాయిల నుండి క్రీస్తు ఏ సిగ్గుకరమైన అవమానాన్ని పొందారు?**

"ముండ్ల కిరీటమును అల్లి ఆయన తలకు పెట్టి ఒక రెల్లు ఆయన కుడిచేతిలో నుంచి ఆయన యెదుట మొకాళ్లూని యూదుల రాజా, నీకు శుభమని ఆయనను అపహసించి ఆయన మీద ఉమ్మివేసి, ఆ రెల్లును తీసికొని దానితో ఆయనను తలమీద కొట్టిరి. మత్తయి 27:29-30.

**ఆయనను సిలువవేయు స్థలమునకు తీసికొని వచ్చిన తరువాత ఆయనను మత్తిల్లజేయడానికి త్రాగేందుకు ఏమిచ్చారు?**

"చేదు కలిపిన ద్రాక్షారసమును ఆయనకు త్రాగనిచ్చిరి గాని ఆయన దానిని రుచి చూచి త్రాగనొల్లకపోయెను. మత్తయి 27:34.

**క్రీస్తును సిలువవేసిన వారికొరకు ఆయన చేసిన ఏ ప్రార్థనలో సువార్తలోని నిజమైన ఆత్మీయతను ఆయన బయలుపరచారు? - పాపుల కొరకు ప్రేమ**

"తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని

చెప్పెను." లూకా 23:24.

**యేసు సిలువపై నున్నప్పుడు ప్రధానయాజకులు మరియు ఇతరులు ఏ మాటలతో ఆయనను అపహసించిరి?**

"శాస్త్రులును, పెద్దలును, ప్రధాన యాజకులును కూడా ఆయనను అపహసించుచు వీడు ఇతరులను రక్షించెను, తన్ను తానే రక్షించుకొనలేడు; ఇశ్రాయేలు రాజుగదా యిప్పుడు సిలువ మీద నుండి దిగినయెడల వాని నమ్ముదుము" మత్తయి 27:41,42.

**ఈ భయంకరమైన దృశ్యాన్ని ఏది అంతమొందించినది?**

"యేసు ఆ చిరక పుచ్చుకొని - సమాప్తమైనదని చెప్పి తలవంచి ఆత్మను అప్పగించెను" యోహాను 19:30.

## క్రీస్తు యొక్క పునరుత్థానము

"నేను మొదటివాడను, కడపటివాడను, జీవించువాడను; మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనై యున్నాను. మరియు మరణము యొక్కయు పాతాళలోకము యొక్కయు తాళపుచెవులు నా స్వాధీనములో ఉన్నవి." ప్రకటన 1:18.

**ఆయన పునరుద్ధానము తరువాత ఈ ప్రవచన ప్రభావము ఆయన శిష్యులపై ఎలా ఉంది?**

"ఆయన మృతులలో నుండి లేచిన తరువాత ఆయన ఈ మాట చెప్పెనని ఆయన శిష్యులు జ్ఞాపకము చేసికొని, లేఖనమును యేసు చెప్పిన మాటను నమ్మిరి" యోహాను 2:22.

"నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను." 1కొరింథీ 15:3,4.

ఆయన కేఫాకును, తరువాత పండ్రెండు గురికిని కనబడెను. అటు పిమ్మట ఐదువందలకు ఎక్కువైన సహోదరులకు ఒక్క సమయమందే కనబడెను. వీరిలో అనేకులు ఇప్పటివరకు నిలిచియున్నారు, కొందరు నిద్రించిరి. తరువాత ఆయన యాకోబుకును అటు తరువాత అపొస్తలుల కందరికిని కనబడెను" 5-7 వచనములు.

## విశ్వాసము వలన నీతిమంతులుగా తీర్చబడుట.

"నిత్య జీవమును గూర్చిన నిరీక్షణను బట్టి దానికి వారసులగుటకై ఆ పరిశుద్ధాత్మ మన రక్షకుడైన యేసు క్రీస్తు ద్వారా ఆయన మన మీద సమృద్ధిగా కుమ్మరించెను." తీతు 3;7.

**దేనిని ఆదారము చేసికొని నీతిమంతులుగా తీర్చబడే కృపపాపికి అందుబాటులో ఉంచబడింది?**

"కాబట్టి ఆయన రక్తమువలన ఇప్పుడు నీతిమంతులుగా తీర్చబడి మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రతనుండి రక్షింపబడుదుము" రోమా5:9.

**నీతి మంతులుగా తీర్చబడటము దేనిపై ఆధారపడి ఉంది?**

"కాగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలు లేకుండ విశ్వాసము వలననే మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడుచున్నారని యెంచుచున్నాము." రోమా 3:28

**పాపులు నీతిమంతులుగా తీర్చబడటము లేక నీతిమంతులుగా చేయబడడానికి గల ఏకైక మార్గమేమిటి?**

మనుష్యుడు యేసుక్రీస్తునందలి విశ్వాసము వలననే గాని ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలమున నీతిమంతుడుగా తీర్చబడడని యెరిగి, మనమును ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలు మూలమున గాక క్రీస్తునందలి విశ్వాసము వలననే నీతిమంతులమని తీర్చబడుటకై యేసు క్రీస్తునందు విశ్వాసముంచి యున్నాము." గలతీ 2:16.

**దేనిమూలముగా పాపి నీతిమంతుడుగా తీర్చబడే అవకాశము లేదు?**

ఏలయనగా ధర్మశాస్త్ర సంబందమైన క్రియల మూలముగా ఏ మనుష్యుడును ఆయన దృష్టికి నీతిమంతుడని తీర్చబడడు; ధర్మశాస్త్రము వలన పాపమనగా ఎట్టిదో తెలియబడుచున్నది." రోమా 3:20.

**దీనికి క్రీస్తు యొక్క మరణము ఎలా సాక్ష్యముగా ఉంటుంది?**

"నేను దేవుని కృపను నిరర్ధకము చేయను; నీతి ధర్మశాస్త్రము వలననైతే ఆ పక్షమందు క్రీస్తు చనిపోయినది నిష్ ప్రయోజనమే" గలతీ 2:21.

**ధర్మశాస్త్రమువలన నీతిమంతులుగా తీర్చబడగలమనే ఏ ప్రయత్నమైనను ఏమి రుజువు చేస్తోంది?**

"మీలో ధర్మశాస్త్రమువలన నీటిమంతులని తీర్చబడు వారెవరో వారు క్రీస్తులో నుండి బొత్తిగా వేరు చేయబడియున్నారు. కృపలోనుండి తొలగిపోయి యున్నారు." గలతీ 5:4.

**ఇశ్రాయేలీయులు నీతిని పొందటములో ఎందుకు అపజయులయ్యారు?**

"అయితే ఇశ్రాయేలీయులు నీతికారణమైన నియమును వెంటాడినను ఆ నియమమును అందుకొనలేదు. వారెందుకు అందుకొనలేదు? వారు విశ్వాసము మూలముగా గాక క్రియల మూలముగానైనట్లు దానిని వెంటాడిరి." రోమా 9:31, 32.

**ధర్మశాస్త్రము వలన ఏమి తెలియపర్చబడింది?**

"ధర్మశాస్త్రము వలన పాపమనగా ఎట్టిదో తెలియబడు చున్నది." రోమా 3:20.

**క్రియల మూలమైన నీతి కాకుండా విశ్వాసము మూలముగానైన నీతియే యధార్ధమైన నీతియని ఏది సాక్ష్యమిస్తుంది?**

"ఇట్లుండగా ధర్మశాస్త్రమునకు వేరుగా దేవుని నీతిబయలుపడుచున్నది; దానికి ధర్మశాస్త్రమును, ప్రవక్తలును సాక్ష్యమిచ్చుచున్నారు." రోమా 3:21.

**విశ్వాసము ఎంత ఆవశ్యకమై (అవసరమై) యున్నది?**

"విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము; దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నారనియో, తన్ను వెదకువారికి ఫలము దయచేయువారనియో నమ్మవలెను." హెబ్రీ 11:6

**విశ్వాసమువలన కృప ద్వారా పొందిన నీతినిబట్టి మనము పాపములో కొనసాగరాదని ఏ లేఖనము చూపిస్తుంది?**

"అలాగైన ఏమందుము? కృప విస్తరింపవలెనని పాపమందు నిలిచి యుందుమా? అట్లనరాదు పాపము విషయమై చనిపోయిన మనము ఇక మీదట ఎలాగు దానిలో జీవించుదుము? రోమా 6:13.

**విశ్వాసము దేవుని ధర్మశాస్త్రముతో అవసరము లేనిదిగా చేస్తుందా?**

"విశ్వాసము ద్వారా ధర్మశాస్త్రమును నిరర్ధకము చేయుచున్నామా? అట్లనరాదు ధర్మశాస్త్రమును స్థిరపరచుచున్నాము." రోమా3:31.

## పశ్చాత్తాపము

**పచ్చాత్తాపము చెందవలసినదిగా ఎవరు పిలువబడుచున్నారు?**

"మారు మనస్సు పొందుటకై నేను పావులను పిలువ వచ్చితిని గాని నీతిమంతులను పిలువరాలేదని వారితో చెప్పెను" లూకా 5:32.

**పాపులెందరు?**

"యూదులేమి గ్రీసు దేశస్థులేమి అందరును పాపమునకు లోనైయున్నారని యింతకు ముందు దోషారోపణ చేసియున్నాము" రోమా 3:9

**పాపము చేసియున్నారని తెలిసికొనినప్పుడు అట్టివారు ఏ సరియైన విచారణ చేయవలసి యున్నారు?**

"సహోదరులారా, మేమేమి చేతుమని పేతురును కడమ అపొస్తలులను అడుగగా" అ.కా 2:37. "అయ్యలారా రక్షణ పొందుటకు నేనేమి చేయవలెను." 16:30.

**ఈ విచారణలకు ఏ జవాబుల ద్వారా ఉద్రేకము కలిగియున్నది?**

"పేతురు - మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" అ.కా. 2:38, "ప్రభువైన యేసునందు విశ్వాస ముంచుము, అప్పుడు నీవును నీ యింటివారును రక్షణ పొందుదురు." అ.కా. 16:31.

**దైవ చిత్రానుసారమగు దు:ఖము యొక్క ఫలితమేమి?**

"దైవచిత్రానుసారమైన దు:ఖము రక్షణార్ధమైన మారు మనస్సును కలుగజేయును" 2కొరింథీ 7:10.

**బాప్తిస్తమిచ్చు యోహాను యొద్దకు**

పరిసయ్యులు మరియు సద్దూకయ్యులు వచ్చినప్పుడు అతడు వారికేమి చెప్పెను?

"సర్పసంతానమా, రాబోవు ఉగ్రతను తప్పించుకొనుటకు మీకు బుద్ధి చెప్పినవాడెవడు?" మత్తయి 3:7.

అతడు వారికేమి చెయ్యమని చెప్పాడు?

"మారు మనస్సుకు తగిన ఫలము ఫలించుడి"

మత్తయి 3:7.

## ఒప్పుకొనుట మరియు క్షమాపణ

పాపములను ఒప్పు కొనిన వానికి ఏ వాగ్దానము చేయబడియున్నది?

"మనపాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగిన వారును నీతిమంతులును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును" 1యోహాను 1:9

పాపములను దాచిపెట్టుట వలన మరియు వాటిని ఒప్పుకొనుట వలన వచ్చు వేరు వేరు ఫలితములేమి?

"అతిక్రమములను దాచి పెట్టువాడు వర్ధిల్లడు.వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును" సామెతలు 28:13.

క్షమాపణను వెదకు వారికి దేవుడు ఏమి చేయుటకు సంసిద్ధంగా వున్నారు?

"ప్రభువా, మీరు దయాళుడవు క్షమించుటకు సిద్ధమైన మనస్సుగలవాడవు. మీకు మొరపెట్టువారదరియెడల కృపాతిశయము గలవాడవు" కీర్తనలు 86:5

దావీదు పాపక్షమాపణకై దేని యందు నిరీక్షణ కలిగియున్నాడు?

"దేవా మీ కృపచొప్పున నన్ను కరుణింపుము. మీవాత్సల్య బాహుళ్యము చొప్పున నా అతిక్రమములను తుడిచివేయుము" కీర్తనలు 51:1

దావీదు తన పాపమును ఒప్పుకొనినప్పుడు దేవుడు తనకు ఏమి చేశారని చెప్పాడు?

"నా దోషమును కప్పుకొనక మీ యెదుట నా పాపము ఒప్పుకొంటిని-యెహోవా సన్నిధిని నా అతి క్రమములు ఒప్పుకొందుననుకొంటిని.మీరు నా పాపదోషమును పరిహరించియున్నారు" కీర్తనలు 32:5

దేవుడు మనల్ని క్షమించారనే సత్యము ఏ ఉపదేశముపై ఆధారపడి ఉంటుంది?

"ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణా హృదయులైన క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి" కీర్తనలు ఎఫెసీ4:32

పశ్చాతాపము మరియు క్షమాపణ ఎవరి ద్వారా అనుగ్రహించబడును?

"మీరు మ్రానున వ్రేలాడవేసి సంహరించిన యేసును మనపితరుల దేవుడు లేపెను. ఇశ్రాయేలీయునకు మారుమనస్సును పాపక్షమాపణను దయచేయుటకై దేవుడాయనను అధిపతిగాను రక్షకునిగాను తన దక్షిణహస్త బలముచేత హెచ్చించియున్నారు" అ. కా. 5:30,31

## పరిశుద్ధాత్మ మరియు ఆయన పని

యేసు సిలువపై మరణించక ముందు తన శిష్యులకు ఏ ప్రశస్తమైన వాగ్దానాము చేసి యున్నారు?

"యేసు - నేనే మార్గమును, సత్యమును, జీవమును, నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు" యోహాను 14:6.

ఎందుకు యేసుక్రీస్తు వెళ్లిపోవలసియున్నది?

"అయితే నేను మీతో సత్యము చెప్పుచున్నాను, నేను వెళ్లిపోవుట వలన మీకు ప్రయోజనకరము; నేను వెళ్లిన యెడల ఆయనను మీయొద్దకు పంపుదును" యోహాను 16:7

ఆదరణకర్త ఎవరు? మరియు ఆయన చేయవలసియున్న పని ఏమిటి?

"ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ. సమస్తమును మీకుబోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నింటిని మీకు జ్ఞాపకంచేయును" యోహాను 14:26

ఆదరణకర్త ఇంకా ఏమి చేయవలసియున్నారు?

"ఆయన వచ్చి, పాపమును గూర్చియు తీర్పును గూర్చియు లోకమును ఒప్పుకొనజేయును" యోహాను 16:8

ఆదరణకర్తకు గల మరియొక పేరేమి?

"తండ్రి యొద్దనుండి మీయొద్దకు నేను పంపబోవు ఆదరణ కర్త అనగా తండ్రి యొద్ద నుండి బయలుదేరు సత్య స్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు ఆయన నన్ను గూర్చి సాక్ష్యమిచ్చును" యోహాను 15:26

సత్యస్వరూపి యేమి చేస్తారని యేసు చెప్పారు?

"అయితే ఆయన, అనగా సత్యస్వరుపి అయిన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును. ఆయన తనంతటతానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును" యోహాను 16:13

అందువల్ల ఏ హెచ్చరిక ఇవ్వబడియున్నది?

"దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి; విమోచన దినము వరకు ఆయనయందు మీరు ముద్రింపబడి యున్నారు" ఎఫెసి 4:30

దేవుని యొక్క ఆత్మచేయు పనిలో హద్దులున్నవా?

"నా ఆత్మ నరులతో ఎల్లప్పుడునూ వాదించదు" ఆదికాండము 6:3

దావీదు దేని కొరకు ప్రార్థించెను?

"మీ సన్నిధిలోనుండి నన్ను త్రోసివేయకుము, మీ పరిశుద్ధాత్మను నాయొద్దనుండి తీసివేయకుము" కీర్తనలు 51:11

ప్రవక్తలు ఎవరిచే ప్రేరేపింపబడి వారి వర్తమానము లనిచ్చారు?

"ఏలయనగా ప్రవచనము ఎల్లప్పుడునూ మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదుగాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగా పలికిరి" పేతురు 1:21

ఆత్మ ఫలమగానేమి?

"అయితే ఆత్మ ఫలమేమనగా ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము. ఇట్టి వాటికి విరోధమైన నియమమేదియు లేదు" గలతీ 5:22 - 23

ఆత్మ వరములను గూర్చి తెలిసికొనవలసినదేమి?

"మరియు సహోదరులారా, ఆత్మ సంబంధమైన వరములను గూర్చి మీకు తెలియకుండుట నాకిష్టము లేదు" 1 కొరింథీ12:1

ఏ వరములు ఇవ్వబడియున్నవి?

"మరియు దేవుడు సంఘములో మొదట కొందరిని అపోస్తలులుగాను, పిమ్మట కొందరిని ప్రవక్తలుగాను, పిమ్మట కొందరిని బోధకులుగాను, అటు పిమ్మట కొందరిని అద్భుతములు చేయువారినిగాను, తరువాత కొందరిని స్వస్థ పరచు కృపావరములు గల వారినిగాను, కొందరిని ఉపకారములు చేయు వారినిగాను, కొందరిని ప్రభుత్వములు చేయువారినిగాను, కొందరిని నానాభాషలు మాట్లాడువారినిగాను నియమించెను" 1కొరింథీ 12:28.

## క్రైస్తవ బాప్తిస్మము

సువార్తను నమ్ముటలో మరి ఏ ఆచారముతో కలదు?

"మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడును; నమ్మనివానికి శిక్ష విధింపబడును" మార్కు 16:15,16

యోహాను బోధకు ప్రజలు ఎలా స్పందించారు?

"ఆసమయమున యెరూషలేము వారును యూదయ వారందరును, యొర్దాను నదీ ప్రాంతము వారందరును అతనియొద్దకు వచ్చి తమ పాపములు ఒప్పుకొనుచు యొర్దాను నదిలో అతని చేత బాప్తిస్మము పొందుచుండిరి" మత్తయి 3:5, 6

పెంతెకొస్తు దినమున అపోస్తలుడైె పేతురు యొక్క ఉపదేశము బాప్తిస్మముతో దేనిని జతపరచుచున్నాడు?

"పేతురు - మీరుమారు మనసు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడీ; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" అ. కా. 2:38

క్రైస్తవ బాప్తిస్మము వలన ఏమి

కడిగివేయబడును?

"గనుక నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమునుబట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది మీ పాపములను కడిగి వేసికొనుమని చెప్పెను" అ. కా. 22:16. తీతు 3:5. పేతురు 3:21 చూడండి

దేని మూలముగా పాపములు కడిగి వేయబడును?

"నమ్మకమైన సాక్షియు, మృతులలో నుండి ఆది సంభూతుడుగా లేచిన వారును, భూపతులకు అధిపతియునైన యేసుక్రీస్తు నుండియు కృపాసమాధాన ములు మీకు కలుగునుగాక" ప్రకటన 1:5

విశ్వాసులు క్రీస్తులో బాప్తిస్మము పొందినపుడు వారు ఎవరిని ధరించెదరు? లేక కలిగి యుందురు?

"క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు" గలతీ 3:27

క్రీస్తులోనికి బాప్తిస్మము పొందినవారు ఏ అనుభవము లోనికి బాప్తిస్మము పొందియున్నారు?

"క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మన మందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా?" రోమా 6:3

అట్టి బాప్తిస్మము ఎలా వర్ణించబడియున్నది?

"కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి ఏలాగు లేపబడెనో, అలాగే మనమును నూతన జీవనము పొందిన వారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మము వలన మరణములో పాలుపొందుటకై ఆయనతోపాటు పాతిపెట్టబడితిమి" రోమా 6:4

క్రీస్తు యొక్క మరణ పునరుత్థానముల అనుభవమందు మనము ఎంత సంపూర్ణముగా ఐక్యపరచబడి యున్నాము?

"మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యము గలవారమైన యెడల ఆయన పునరుత్థానము యొక్క సదృశ్యమందును ఆయనతో ఐక్యముగలవారమై యుందుము" రోమా 6:5

ఫిలిప్పు నపుంసకునికి యేసునిగూర్చి బోధించిన పిదప అతడు ఫిలిప్పును ఏ ప్రశ్నను అడిగాడు?

"వారు త్రోవలో వెళ్లుచుండగా నీళ్లున్న యొక చోటికి వచ్చినపుడు నపుంసకుడు - ఇదిగో నీళ్లు, నాకు బాప్తిస్మమిచ్చుటకు ఆటంకమేమని అడిగి రథము నిలుపమని ఆజ్ఞాపించెను" అ. కా. 8:36

నపుంసకునకు బాప్తిస్మమిచ్చేందుకు ఫిలిప్పు అతడిని ఎక్కడికి తీసుకొని వెళ్లాడు?

"ఫిలిప్పు నపుంసకుడు ఇద్దరునూ నీళ్లలోనికి దిగిరి. అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మమిచ్చెను" ప్రపంచ సంఘముల నిర్వాహక సభ మరియు ఇతర సంఘ సంస్థలు కొన్ని సామాన్య విశ్వాసములను ఆధారము చేసుకొని అన్ని సంఘాల్ని ఐక్యపర్చాలని ఎన్నో సంవత్సరములుగా ప్రయత్నాలన్నీ చేస్తున్నాయి. ఈ రోజు వరకు ఈ ప్రయత్నాల్ని సంపూర్ణ విజయాన్ని సాధించలేక పోయాయి. అ. కా. 8:38

యేసు తన సేవ ప్రారంభమందు తన అనుచరుల మేలుకొరకై ఏ ఉదాహరణను లేక మాదిరిని ఆయన ఉంచియున్నారు?

"ఆ సమయమున యోహాను చేత బాప్తిస్మము పొందుటకు యేసు గలలయ నుండి యొర్దాను దగ్గర నున్న అతని యొద్దకు వచ్చెను" మత్తయి 3:13

## ఇచ్చుటయందు వరము

ఇచ్చుటలోని ధన్యతను గూర్చి క్రీస్తు ఏమి చెప్పారు?

"మీరును ఈలాగు ప్రయాసపడి బలహీనులను సంరక్షింపవలెననియు, పుచ్చుకొనుటకంటె ఇచ్చుట ధన్యము అని ప్రభువైన యేసు చెప్పిన మాటలు జ్ఞాపకము చేసికొనవలెననియు అన్ని విషయములలో మీకు మాదిరి చూపితినని చెప్పెను" అ. కా. 20:35.

ఏ ఉపవాసము దేవునికి మిక్కిలి అంగీకారమై యున్నది?

"దుర్మార్గులు కట్టిన కట్లను విప్పుటయు, కాడిమాను మోకులు తీయుటయు, బాధింపబడిన వారిని విడిపించు టయు, ప్రతికాడిని విరగగొట్టుటయు, నేనేర్పరచుకొనిన ఉపవాసము గదా? నీ ఆహారము ఆకలి గొనినవారికి పెట్టుటయు, నీ రక్తసంబంధికి ముఖము తప్పించుకుండు టయు, దిక్కుమాలిన బీదలను నీ యింట చేర్చుకొనుటయు, వస్త్రము లిచ్చుటయు, ఇదియే గదా నాకిష్టమైన ఉపవాసము" యెషయా 58:6,7

దేవుని ఘనపరచటానికి దేవుడు మనకు ఆదేశించిన ఒక మార్గమేమిటి?

"నీ రాబడి అంతటిలో ప్రథమ ఫలమును, నీఆస్తిలో భాగమును ఇచ్చి యెహోవాను ఘనపరచుము" సామెతలు 3:9.

ఒకని ఆదాయములో ఏ భాగము ప్రత్యేకించి తనదని దేవుడు అంటున్నారు?

"భూధాన్యములలలో నేమి వృక్షములోనేమి భూఫ లములన్నిటిలో దశమ భాగము యెవాకు ప్రతిష్ఠతమగును" లేవీకాండము 27:30.

ఎవరి పోషణ నిమిత్తము మరియు ఏ పని కొరకు దశమ భాగము నిర్దేశింపబడియున్నది?

"ఇదిగో లేవీయులు చేయు సేవకు, అనగా ప్రత్యేక్షపు గుడారము యొక్క సేవకు ఇశ్రాయేలీయుల యొక్క దశమ భాగములన్నిటిని వారికి స్వాస్థ్యముగా ఇచ్చితిని" సంఖ్యాకాండము 18:21.

పదియవ భాగము మరియు ప్రతిష్టితార్పణలను ఇయ్యకుండు వాడు ఏ నేరస్తుడుగా ఎంచబడును?

మానవుడు దేవుని యొద్ద దొంగిలునా? అయితే మీరు నా యొద్ద దొంగిలితిరి; దేని విషయములో మేము మీ యొద్ద దొంగిలితిమని మీరందరు పదియవ భాగమును ప్రతిష్ఠితార్పణలను ఇయ్యక దొంగిలితిరి. మలాకీ 3:8.

ఏ విషయములో ప్రభువు మనల్ని శోధించమని ఏ షరతులపై గొప్ప ఆశీర్వాదాల్ని వాగ్దానము చేయుచు న్నారు?

"నా మందిరములోఆహారముండునట్లు పదియవ భాగ మంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి; దీనిచేసి మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపు వాకిండ్లను విప్పి పట్టజాలనంత విస్తారముగా దీవెనలు ;కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నారు. మీ పంటను తినివేయు పురుగులను నేను గద్దించెదను, అవి మీ భూపంటను నాశనము చేయవు, మీ ద్రాక్షచెట్లు అకాల ఫలములను రాల్చకయుడునని సైన్యములకు అధిపతియను యెహోవా సెలవిచ్చు చున్నారు" మలాకీ 3:10-11.

ఏ స్వభావముతో మనము ఇవ్వాలి?

"సణుగు కొనకయు బలవంతముగాకాకయు ప్రతివాడును తన హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము ఇయ్యవలెను. దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమించును" 2 కొరాథీ 9:7.

ఇచ్చుటను గూర్చి క్రీస్తు ఏమి చెప్పారు?

"మీరును ఈలాగు ప్రయాసపడి బలహీనులను సంరక్షింపవలెననియు పుచ్చుకొనుటకంటె ఇచ్చుట ధన్యము అని ప్రభువైన యేసు చెప్పిన మాటలు జ్ఞాపకము చేసికొనవలెననియు అన్ని విషయములలో మీకు మాదిరి చూపితినని చెప్పెను" అ.కా. 20:35.

దేనిమూలముగా కానుకలు అంగీకరించబడును?

"మొదట ఒకడు సిద్ధమైన మనస్సు కలిగియుంటే శక్తికి మించి కాదుగాని కలిమి కొలదియే ఇచ్చినది ప్రీతికరమవును" 2 కొరింథీ 8:12.

క్రీస్తు తన శిష్యులను బోధించుటకు, జబ్బుపడిన వారిని స్వస్థపర్చుటకు, మరియు చనిపోయినవారిని లేపుటకు, బయటకు పంపించినప్పుడు ఆయన వారితో ఏమి చెప్పారు?

"ఉచితముగా పొందితిరి ఉచితముగా ఇయ్యుడి" మత్తయి 10:8.

## మంచి ఆరోగ్యము

అపొస్తలుడైన యోహాను గాయునకు ఏమి కలగాలని అభిలషించాడు?

"ప్రియుడా నీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము నీవు అన్ని విషయములలో వర్ధిల్లుచు సౌఖ్యముగా (ఆరోగ్యంగా) ఉండవలెనని ప్రార్థిచుచున్నాను" 1యోహాను 12.

శరీరపు ఆరోగ్యాన్ని ఎందుకు కాపాడవలసి యున్నది? (లేఖ భద్రపర్చవలసి యున్నది?)

"మీరు మీ సొత్తు కారు, విలువపెట్టి కొనబడినవారు కనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి" 1కొరింధీ 6:20.

శరీరము (దేహము) ఏమైయున్నదని చెప్పబడియున్నది?

మీ దేహము దేవుని వలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమైయున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తుకారు. 1 కొరింధీ 6:19.

సంతోషము ఆరోగ్యముపై ఏ ప్రభావాన్ని కలిగి ఉంటుంది?

"సంతోషముగల మనస్సు ఆరోగ్యకారణము. నలిగిన మనస్సు ఎముకలను ఎండిపోవజేయును" సామెతలు 17:22.

రక్షకుడు తన శిష్యులకు విశ్రాంతిని ఎలా ఏర్పాటు చేశారు?

"అప్పుడాయన- మీరేకాంతముగా అరణ్య ప్రదేశమునకు వచ్చి కొంచముసేపు అలసట తీర్చుకొనుడని చెప్పెను" మార్కు 6:31

దేవునికి మన దేహాల్ని ఎలా సమర్పించాలని దేవునిచే మనము ఆదేశించబడియున్నాము?

"కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బ్రతిమాలుకొనుచున్నాము. ఇట్టి సేవ మీకు యుక్తమైనది" రోమా 12:1.

ఏ ఉన్నతమైన ఉద్దేశముతో మన జీవితపు అలవాట్లను స్వాధీనమందుచుకోవాలి?

"కాబట్టి మీరు భోజనము చేసినను, పానము చేసినను మీరేమి చేసినను, సమస్తమును దేవుని మహిమకొరకు చేయుడి" 1 కొరింధీ 10:31.

ప్రతి విషయములోను మితిమీరుటనుబట్టి ఏ హెచ్చరిక ఇవ్వబడియున్నది?

"తమ పొరుగువారి మానము చూడవలెనని ఘోరమైన ఉగ్రతను కలిపి వారికి త్రాగనిచ్చి వారిని మత్తులుగా చేయువారికి శ్రమ" హబక్కూకు 2:15.

త్రాగుబోతులు పరలోకరాజ్యము చేరగలరా?

"అన్యాయస్తులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా? మోసపోకుడి; జారులైనను, విగ్రహారాధికులైనను, వ్యభిచారులైనను, ఆడిఁగితముగల వారైనను, పురుషసంయోగులైనను, దొంగలైనను, లోభులైనను, త్రాగుబోతులైనను, దూషకులైనను, దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు" 1 కొరింధీ 6:9-10, ప్రకటన 21:27.

అమితానుభవము వలన సంప్రాప్తించే చెడు ఫలితాలలో ఒకటేమిటి?

"ద్రాక్షారసము త్రాగువారితోనైనను, మాంసము హెచ్చు గా తినువారితోనైనను సహవాసము చేయకుము. త్రాగుబోతులును తిండిబోతులును దరిద్రులగుదురు. నిద్రమత్తు చింపిరిగుడ్డలు ధరించుటకు కారణమగును" సామెతలు 23:20,21.

పొగాకు ఉపయోగమును గూర్చి ఏమి చెప్పవచ్చును?

పొగాకు అధికమైన శ్రేణి విషపదార్థమైనందున అది చాల హానికరము.

గమనిక:రసాయన శాస్త్రజ్ఞులకు తెలిసిన విధంగా పొగాకు చాల హానికరమైన విషపదార్థము.

మొదట ఏర్పాటుచేయబడిన ఆహారము ఏది?

"దేవుడు- ఇదిగో భూమి మీదనున్న విత్తనములిచ్చు ప్రతి చెట్టును విత్తనములిచ్చు వృక్ష ఫలముగల ప్రతి వృక్షమును మీకిచ్చియున్నాను; అవి మీకాహారమగును" ఆదికాండము 1:29.

గమనిక:వేరే విధంగా చెప్పాలంటే అవి కూరగాయలు, ధ్యాన్యములు, పండ్లు మరియు విత్తనములు.

దేవుడు ఇశ్రాయేలీయులను తన ప్రజలగా ఎంపికచేసి కొనినప్పుడు లిఖితపూర్వకమైన ఆదేశము ద్వారా ఏ రకములైన మాంసాహారములను వారి ఆహారము నుండి తొలగించారు?

ఏవయితే అపవిత్రము మరియు అపరిశుద్ధమైనవని పిలవబడినవో అవి లేవీకాండము 11 మరియు ద్వితీయోపదేశకాండము14 చూడండి.

## మరణము పునరుద్ధానము

మృతి చెందినవారు లేక మరణించినవారు ఎక్కడ ఉండెదరు?

"సహోదరులారా, నిరీక్షణలేని యితరులవలె మీరు దు:ఖపడకుండు నిమిత్తము నిద్రించుచున్నవారిని గూర్చి మీకు తెలియకుడుట నాకిష్టములేదు" 1 థెస్సలో 4:13, 1 కొరింధీ 15:18, 20 మరియు యోహాను 11:11-14 చూడండి.

"మరియు సమాదులలో నిద్రించు అనేకులు మేలుకొనెదరు; కొందరు నిత్యజీవము అనుభవించు టకును, కొందరు నిందపాలగుటకును నిత్యముగా హేయులగుటకును మేలుకొందురు" దానియేలు 12:2, ప్రసంగి 3:20; 9:10 చూడండి

గమనిక:ఈ రెండు పునరుద్ధానముల మధ్య వాక్య ప్రకారము, 1000 సం.లు వ్యవధి ఉంటుంది.

మరణించిన నీతిమంతులు పరలోకములో దేవుని స్తుతించు చున్నారా?

"దావీదు పరలోకమునకు ఎక్కిపోలేదు" అ.కా 2:34.

"మృతులును మౌనస్థితిలోనికి దిగిపోవువారును యెహోవాను స్తుతింపరు" కీర్తనలు 115:17.

ఒకడు మరణించినప్పుడు అతడు దేవుణ్ణి ఎరిగి యుండునా?

"మరణమైన వారికి మిమ్మును గూర్చిన జ్ఞాపకము లేదు" కీర్తనలు 6:5.

మరణించినవారికి తన కుటుంబాన్ని గూర్చి తెలుయునా?

"వారి కుమారులు ఒకవేళ అణిగిపోయినను అట్టి గతి వారికి పట్టెనని వారు గ్రహింపకయుందురు" యోబు 14:21.

మరణమందు ఒకని ఆలోచనలు ఏమి అవ్వుతాయి?

"వారి ప్రాణము వెడలిపోవును వారు మట్టిపాలగుదురు. వారి సంకల్పములు నాడే నశించును" కీర్తనలు 146:4.

మరణించినవారికి ఏమైన తెలియునా?

"బ్రతికి యుండువారు తాము చత్తురని ఎరుగుదురు" అయితే చచ్చినవారు ఏమియు ఎరుగరు; వారి పేరు మరువబడియున్నది; వారికిక ఏ లాభమును కలుగదు" ప్రసంగి 9:5.

ఈ లోక సంబంధమైన విషయాలలో వారు ఏవిధమైన జోక్యాన్ని కలిగి యుంటారు?

"వారిక ప్రేమింపరు, పగపెట్టుకొనరు, అసూయపడరు, సూర్యుని క్రింద జరుగు వాటిలో దేనియందును వారికిక నెప్పటికిని వంతులేదు" ప్రసంగి 9:6.

నీతిమంతుల పునరుత్థానము ఎప్పుడు సంభవిస్తుంది?

ఆర్బాటముతోను ప్రధాన దూత శబ్ధముతోను దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును; క్రీస్తునందుండి మృతులైన వారు మొదటలేతురు" 1 థెస్సలో 4:16.

పడిపోయినందువలన ప్రతి ఒక్కరికి ఏమి సంబవిస్తుంది?

ఆదామునందు అందరు ఎలాగు మృతిపొందుచున్నారో, అలాగుననే క్రీస్తునందు అందరు బ్రతికింపబడుదురు" 1 కొరింధీ 15:22., రోమా 5:12 చూడండి.

మనము మరణించిన పిదప ఎంతపని చేయగలము?

"చేయుటకు నీచేతికి వచ్చినదే పనినైనను; నీశక్తిలోపము లేకుండా చేయుము; నీవు పోవు పాతాళమునందు పనియైనను, ఉపాయమైనను, తెలివియైనను, జ్ఞానమైనను లేదు" ప్రసంగి 9:10.

ఎవరి స్వరము మృతులను లేపును?

ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమున సమాదులలో నున్నవారందరు ఆయన శబ్దము విని మేలుచేసిన వారు జీవపునరుత్థానమునకును కీడుచేసిన వారు తీర్పుపునరుత్థానమునకును బయటకు వచ్చెదరు" యోహాను 5:28,29.

మరణము మరియు సమాధిపై ఏ మాటల ద్వారా అంతిమ విజయము వివరించబడియున్నది?

ఓమరణమా నీ విజయమెక్కడ? ఓ మరణమా నీ ముల్లెక్కడ? 1 కొరింధీ 15:55.

పునరుత్థానులు ఎవరి స్వరూపములోనికి మార్చబడుదురు?

"మన పౌరస్థితి పరలోకమందున్నది; అక్కడనుండి ప్రభువైన యేసుక్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొనియున్నాము. సమస్తమును తనకు

లోపరచుకొనజాలిన శక్తినిబట్టి ఆయన మన దీన శరీరమును తన మహిమగల శరీరమునకు సమరూపము గలదానిగా మార్చును" ఫిలిప్పీ 3:20,21.

## సబ్బాతు స్థాపనము

**సబ్బాతు ఎప్పుడు మరియు ఎవరి ద్వారా స్థాపించబడి యున్నది?**

ఆకాశమును భూమియు వాటిలోనున్న, సమస్త సమూహమును సంపూర్తిచేయబడెను. దేవుడు తాను చేసిన తన పని యేడవదినములోగా పూర్తి చేసి, తాను చేసిన తన పనియంతటి నుండి యేడవ దినమున విశ్రమించెను. కాబట్టి దేవుడు ఆ యేడవ దినమును ఆశీర్వదించి పరిశుద్ధపరచెను; ఏలయనగా దానిలో దేవుడు తాను చేసినట్టియు, సృజించినట్టియు తన పని అంతటి నుండి విశ్రమించెను" 2:2,3.

**సబ్బాతు దినమును పరిశుద్ధముగాఆచరించటానికి గల కారణమేమిటి?**

ఆరు దినములలో యెహోవా ఆకాశమును భూమియు, సముద్రమును మరియు వాటిలోని సమస్తమును సృజించి, యేడవదినమున విశ్రమించెను; అందుచేత యెహోవా విశ్రాంతి దినమును ఆశీర్వదించి దానిని పరిశుద్ధపరచెను" నిర్గమ 20:11

గమనిక:సబ్బాతు సృష్టికి జ్ఞాపకముగా నున్నది. సబ్బాతు ద్వారా దేవుడు సమస్తమును సృజించిన, నిజమైన మరియు సజీవుడైన దేవుడని జ్ఞాపకముంచుకునేందుకు దేవుడట్లు దానిని ఏర్పాటుచేశారు.

**సబ్బాతు ఏ దినము?**

"ఏడవ దినము సబ్బాతు దినము" నిర్గమ 20:10

**సబ్బాతు సంఘారాధన దినముగా ఉద్దేశించబడియున్నదా?**

"ఆరు దినములు పనిచేయవలెను; వారము వారము ఏడవ దినము విశ్రాంతి దినము; అది పరిశుద్ధ సంఘపు దినము. అందులో మీరు ఏ పనియైనను చేయకూడదు. మీ సమస్త నివాసముల యందు అది యెహోవా నియమించిన విశ్రాంతి దినము" లేవీయకాండము 23:3

గమనిక:గోష్ఠి అనగా ప్రజల సభ లేక సమ్మేళనము.

**దేవుడు తన ప్రజలకు గుర్తుగాను మరియు జ్ఞాపకము చేయు దానినిగా సబ్బాతును ఇచ్చారనియు మరియు ఇంకా దేనికొరకు సబ్బాతునిచ్చానని దేవుడు చెబుతున్నారు?**

మరియు యెహోవానగు నేనే వారిని పవిత్రపరచువాడని వారు తెలుసుకొనునట్లు నాకును, వారికిని మధ్య విశ్రాంతి దినములను వారికి సూచనగా నేను నియమించితిని. యెహెజ్కేలు 20:12.

**విమోచింపబడిన వారు ఎంత తరచుగా ప్రభవును ఆరాధించెందుకు సమావేశ మవుదురు?**

నేను సృజింపబోవు క్రొత్త ఆకాశమును క్రొత్త భూమియు లయముకాక నా సన్నిధిని నిలుచునట్లు నీ సంతతియు నీ నామమును నిలిచియుండును ఇదే యెహోవా వాక్కు. ప్రతి అమవాస్య దినముననను ప్రతి విశ్రాంతి దినమును నా సన్నిధిని మ్రొక్కుటకై సమస్త శరీరులు వచ్చెదరు.యెషయా 66:22,23

**బైబిలు ప్రకారము సబ్బాతు ఎప్పుడు ఆరంభమైయున్నది?**

అస్తమయమును ఉదయమును కలుగగా ఒక దినమాయెను. ఆదికాండం... అస్తమయమును ఉదయమను కలుగగా రెండవ దినమాయెను. ఆ. కా. 1:5,8,13, 19,23,31.

సాయంకాలము మొదలుకొని మరుసటి సాయంకాలము వరకు మీరు విశ్రాంతి దినముగా ఆచరించవలెను. లేవీయకాండము. 23:32, మార్కు 1:32.

**క్రీస్తు వారు భూమిపై జీవించినప్పుడు సబ్బాతును ఆచరించారా?**

తన వాడుక చొప్పడు విశ్రాంతిదినమందున సమాజ మందిర ములోనికి వెళ్ళి చదువుటకై నిలుచుండగా ప్రవక్తయైన యెషయా గ్రంథము చేతికియ్యబడెను. లూకా 4:16.

**సబ్బాతును ప్రభువు చేసిన వారును మరియు ఆచరించిన వారైనను ఈ రోజున ఆయననెట్లు రహస్యముగా పరిశీలి స్తూ కనిపెట్టుచుండిరి?**

శాస్త్రులును పరిసయ్యులును ఆయన మీద నేరము మోపవలెనని విశ్రాంతి దినమున స్వస్థపరచునేమో అని ఆయనను కనిపెట్టుచుండిరి. లూకా 6:7

**సబ్బాతు నాచరించుట యందు వారికున్న తప్పుడు ఆలోచనలను క్రీస్తు ఎలా ఎదుర్కొన్నారు?**

విశ్రాంతి దినమున మేలు చేయుట ధర్మమా కీడు చేయుట ధర్మమా? ప్రాణ రక్షణ ధర్మమా ప్రాణహత్య ధర్మమా? లూకా 6:9

అప్పుడు వారు వెఱ్ఱికోపముతో నిండుకొని యేసును ఏమి చేయుదమా అని యొకనితోనొకడు మాటలాడుకొనిరి. లూకా 6:11

పరిసయ్యులు వెలుపలికి పోయి వెంటనే హేరోదీయులతో కలిసికొని ఆయననేలాగు సంహరింతుమా యని ఆయనకు విరోధముగా ఆలోచన చేసిరి. మార్కు 3:6

## ప్రభువు దినము

**యోహాను ఏ దినమున ఆత్మవశుడనై యున్నానని చెప్పాడు?**

ప్రభువు దినమందు ఆత్మవశుడనై యుండగా. ప్రకటన 1:10

**ప్రభువు దినము ఏ దినమని ఆజ్ఞ చెప్పుచున్నది?**

ఏడవ దినము నీ దేవుడైన యెహోవాకు విశ్రాంతి దినము నిర్గమ 20:10

**ప్రవక్తయైన యెషయా దేవుని కొరకు మాట్లాడుతూ ఏడవదిన సబ్బాతును ఏమని పిలిచాడు?**

నా పరిశుద్ధ దినము. 58:13

**ఏ దినము యోహాను ఆత్మవశుడైయుండి యుండాలి?**

వారములో ఒక దినమును గూర్చి ప్రస్తావించియుంటే అది ఏడవదినము.

గమనిక:బైబిలంతటిలో దేవుడు వారములో ఏ ఇతర దినము తన దినమని చెప్పియుండ లేదు. (సబ్బాతు దినము తప్ప)

**క్రీస్తు సబ్బాతు నాచరించారా?**

తన వాడుక చొప్పున విశ్రాంతి దినమందు సమాజ మందిరములోనికి వెళ్ళి చదువుటకు నిలువబడియుండ గా... లూకా4:14 నేను నా తండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమయందు నిలిచియున్న ప్రకారము. యోహాను 15:10.

**క్రీస్తు అనుచరులు ఆయన మరణము తరువాత సబ్బాతును ఆచరించారా?**

తిరిగి వెళ్ళి సుగంధ ద్రవ్యములను పరిమళ తైలములను సిద్ధపరచి ఆజ్ఞచొప్పున విశ్రాంతి దినమున తీరికగా ఉండిరి. లూకా 23:58

తండ్రిని ఘనపరచునట్లుగా అందరును కుమారుని ఘనపరచవలెను. యోహాను.5:23 నేనును తండ్రియును ఏకమైయున్నామని వారితో చెప్పెను. యోహాను 10:30

గమనిక:మనుష్యుడు అనగా ఇక్కడ మానవాళి అని అర్థము.

**క్రీస్తు దేనికి ప్రభువునై యున్నానని చెప్పారు?**

కాగా మనుష్యకుమారుడు విశ్రాంతి దినమునకు ప్రభువైయున్నారనెను. మత్తయి.12:8, మార్కు 2:28.

**సబ్బాతును ఎవరు చేశారు?**

సమస్తమును ఆయన (క్రీస్తు) మూలముగా కలిగెను, కలిగియున్నదేదియు ఆయన లేంకుండా కలుగలేదు. యోహాను 1:2,3

**వారములో మొదటిరోజుకు ముందురోజు ఏది?**

విశ్రాంతి దినము గడచిపోయిన తరువాత ఆదివారమున తెల్లవారుచుండగా...మత్తయి 28:1

గమనిక:నూతన నిబంధన ప్రకారము కూడా వారములో మొదటిదినము ప్రారంభ మయినప్పుడు విశ్రాంతి దినము గడచిపోయినది.

**యేసును అనుసరించిన స్త్రీలు యేసు సిలువ మరణానంతరము ఏ రోజును విశ్రాంతి దినముగా ఆచరించారు?**

తిరిగి వెళ్ళి సుగంధ ద్రవ్యములను పరిమళ తైలములను సిద్ధపరచి ఆజ్ఞచొప్పున విశ్రాంతి దినము తీరికగా ఉండిరి. లూకా 23:56.

**ఆజ్ఞప్రకారము వారములోని ఏ దినము విశ్రాంతి దినము?**

ఏడవ దినము నీ దేవుడైన యెహోవాకు విశ్రాంతిదినము. నిర్గమ 20:10

గమనిక:ఇందుమూలముగా నూతన నిబంధనలోని విశ్రాంతి దినము మరియు పాత నిబంధనలోని విశ్రాంతి దినము ఒకటేయని స్పష్టముగా తెలియుచున్నది. మరియు ఏడవదినసబ్బాతును లేక విశ్రాంతి దినమును ఒక ప్రక్కకు త్రోసివేసి

లేఖనములోని ఈ క్రింది వాక్యములను ఆధారము చేసికొని కాలమును లెక్కించటానికి తోడ్పడతాయి.
1రోజు ఒక సంవత్సరమునకు స్థానము.
"మీరు ఆ దేశమును సంచరించి చూచిన నలుబది దినముల లెక్క ప్రకారము దినమునకు ఒక సంవత్సరము చొప్పున నలుబది సంవత్సరములు"
సంఖ్యాకాండము 14:34
"సంవత్సరమొకటింటికి ఒక దినము చొప్పున నేను నిర్ణయించి యున్నాను" యెహెజ్కేలు 4:6
"వారు ఒక కాలము కాలములు అర్థకాలము అతని వశమునకునుంచబడును" దానియేలు 7:25
"ఆమె ఒక కాలము కాలములు అర్థకాలము పోషింపబడును"
ప్రకటన 12:14
కాలము = 1 సంవత్సరము
కాలములు = 2 సంవత్సరములు
అర్థకాలము = అర్థసంవత్సరము
ప్రవచన లెక్క ప్రకారము
1సంవత్సరము లేక కాలము 360 దినములు.
3 1/2 కాలములు = 3 1/2 x
1260 దినములు.
1దినము = 1 సంవత్సరము;
1260 దినములు = 1260 సంవత్సరములు.

దాని స్థానములో వారములో మొదటి రోజును పెట్టినట్లుగా బైబిలంతటలో ఎక్కడ ఏ ఋజువు లేదు.

**వ్యవస్థను వెంబడించు వారికిని, నిజదేవుని ఆజ్ఞలను గైకొనువారికిని గల వ్యత్యాస మేమిటి?**

దేవుని ఆజ్ఞలను యేసుని గూర్చిన విశ్వాసమును గైకొనుచున్న పరిశుద్ధుల ఓర్పు ఇందులో కనబడును. ప్రకటన 14:12

## విశ్రాంతి దినవుయొక్క వారుప్పు

**ఆదివార ఆచరణ ఎలా ప్రారంభమైనది?**

చాలామంది విశ్రాంతి దినమును క్రీస్తు మార్చారని అనుకుంటున్నారు, అయితే ఆయన సొంత మాటలను బట్టి ఆయన ఆ ఉద్దేశ్యముతో రాలేదని తెలియుచున్నది. అందుచేత ఈ మార్పునకు బాధ్యులెవరో వేరొకచోట మనము చూడవలసియున్నాము.

**క్రీస్తు తన అతిప్రసిద్ధి చెందిన ప్రసంగంలో ధర్మశాస్త్రమును గూర్చి ఏమని చెప్పారు?**

ధర్మశాస్త్రమునైనను, ప్రవక్తల వచనములనైనను కొట్టివే యవచ్చితినని తలంచవద్దు. నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు నేను రాలేదు. మత్తయి 5:17

ఆకాశమును భూమియు గతించిపోయిననే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరువరకు దాని నుండి యొకపొల్లయినను ఒక సున్నయైనను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను.మత్తయి 5:18

కాబట్టి ఈ ఆజ్ఞలలో మిగులు అల్పమయిన యొకదానినై నను మార్చి మనుష్యులకు ఆలాగున చేయ బోధించువాడెవడో వాడు పరలోకములో మిగుల అల్పుడనబడును. ఆయితే వాటిని గైకొని బోధించువాడెవడో వాడు పరలోకరాజ్యములో గొప్పవా డనబడును. మత్తయి 5:19

**చిన్న కొమ్మును సూచించు అధికారము ఏమిచేయ తలంచునని ప్రవక్తయైన దానియేలు ద్వారా దేవుడు చెప్పారు.?**

ఆ రాజు మహోన్నతునికి విరోధముగా మాటలాడుచు మహోన్నతుని భక్తులను నలుగగొట్టును; అతడు పండుగ కాలములను న్యాయపద్ధతులను విచారణచేయు బూనుకొనును; వారు ఒక కాలము, కాలములు అర్థకాలము అతని వశమున నుంచబడుదురు. దానియేలు 7:25

**దేవుని ధర్మశాస్త్రమును మార్చే అధికారములు తమకున్న దని ఏ ప్రభుత్వము (వ్యవస్థ) అనుచున్నది.?**

రోమన్ కథోలిక్ మతాదికారము

గమనిక:ధర్మశాస్త్రములను సహితము మార్చగల విరించగల లేక గూఢార్థమును తెలిజేయుగల గొప్ప అధికారము పోపునకు గలదు. పోపునకు గల అధికారము మానవుల నుండి గాక దేవుని నుండి వచ్చినది గనుక మరియు పోపు భూమిపై దేవుని ప్రతినిధి గనుక దేవుని చట్టమును మార్చగల అదికారము ఆయనకు గలదు. లూసియాస్ ఫెర్రారిస్, ప్రాంప్టా బిబ్లియోతెక్ (రెడీ లైబ్రరీ) పాపా ఆర్ట్.2

## నాల్గవ ఆజ్ఞ

ఆది (రోమన్ కథోలిక్ సంఘము) దేవుని వాక్యము ప్రకారముగల సబ్బాతును తీసివేసి దాని స్థానే ఆదివారమును పరిశుద్ధ దినముగా చేయుటవలన నాల్గవ ఆజ్ఞను తల్లక్రిందుచేసినది. యస్. సమ్మర్ బెల్, హిస్టరీ ఆఫ్ ద క్రిష్టియన్ చర్చ్ (1873) పుట.415

ఆదివారము వారములో ఒక దినమును సర్వశక్తిమంతు డైన దేవుని ప్రజలు ఆరాధించు దినముగా దానిని వేరుపరచారు. బానిసత్యపు పనిని వ్యాపారమును మరియు ప్రాపంచిక వృత్తిని ఆపివేసి మరియు ఆరాధన కార్యక్రమాలను జరిపించి దానిని పరిశుద్ధ పరచుటయు పూర్తిగా కథోలిక్ సంఘము యొక్క సృష్టి మాత్రమే. ద అమెరికన్ కథోలిక్ క్వార్ట ర్ లీ రివ్యూ. జనవరి 1883. పుటలు 152,139.

ప్రొటెస్టాంట్ సంఘాలు బైబిలును మాత్రమే అనుసరించవలెనన్న ప్రొటెస్టాంట్ సంఘము వారు దేవుని సబ్బాతు దినమును అనగా ఏడవ దినము ఆరాధించవలసి యున్నారు. ఆదివారము ఆచరించుట వలన వారు కథోలిక్ సంఘ చట్టాన్ని అనుసరిస్తున్నారు. ఆల్బర్ట్ స్మిత్, చాన్సిలర్ ఆఫ్ ద ఆర్చ్ డయోసెస్ ఆఫ్ ఆల్టిమోర్ కార్డినల్ కు జవాబిచ్చు ఉత్తరములలోనిది (ఫిబ్రవరి 10, 1920)

**ఆత్మయు మరియు జీవముగల మాటలకు బదులుగా ఏరకమైన బోధను వారు ప్రవేశపెట్టారు?**

వారు మానవులు కల్పించిన పద్ధతులు దేవోపదేశములని బోధించుచు నన్ను వ్యర్థముగా ఆరాధించుచుదురు అని వ్రాయబడినట్టు వేషధారులైన మిమ్ములను గూర్చి యెషయా ప్రవచించినది సరియే. మీరు దేవుని ఆజ్ఞను విడిచిపెట్టి, మనుష్యుల పారంపర్యా చారములను గైకొనుచున్నారు, మరియు మీరు మీ పారంపర్యాచార మును గైకొనుటకు దేవుని ఆజ్ఞను బొత్తిగా నిరాకరించుదురు. మార్కు 7:7-9

ఏలియా జనులందరి దగ్గరకు వచ్చి యెన్నాళ్లమట్టుకు మీరు రెండు తలంపుల మధ్య తడబడుచుందురు? యెహోవా దేవుడైతే ఆయనను అనుసరించుడు. బయలు దేవుడైతే వాని అనుసరించుడి. 1రాజులు 18:21

## చివరి తరవువారికి దేవుని యొక్క చివరి సందేశము.

యేసు చెప్పారు. మరియు ఈ రాజ్య సువార్త సకల జనులకు సాక్ష్యార్థమై లోకమందంతటను ప్రకటింప బడును అటు తరువాత అంతము వచ్చును. మత్తయి 24:14

చదువరీ ఈ చిన్న పుస్తకములో మనుష్యుల ఆచారములను లేక మనుష్యులు తత్వమును బట్టి గాక బైబిల్ నందు ఉన్నట్లు యేసుక్రీస్తు సువార్త యొక్క స్పష్టమైన ముఖ్యాంశాలను కలిగియున్నావు.

**మీరు దేవునికి బయపడి ఆయనను మహిమపరచుడి; ఆయన తీర్పు తీర్చుగడియ వచ్చెను గనుక ఆకాశమును భూమిని సముద్రమును జలధారలను కలుగచేసిన వానికే నమస్కారము చేయుడి. ప్రకటన 14:7**

దేవుని పరిశీలన తీర్పు పరలోకములో 1844 సంవత్సరములో ప్రారంభమైనది. అది మృతులతో ప్రారంభమైయున్నది. మరణించిన వారు పరలోకములో లేరు. వారు సమాధులలో నిద్రిస్తూ పునరుద్ధానము కొరకు వేచి యున్నారు. కొందరు నిత్యజీవము అనుభవించుట కును, కొందరు నిందలపాలగుటకు నిత్యముగా హేయులగు టకును మేలుకొందురు. దానియేలు 12:2

శీఘ్రముగా ఎంత శీఘ్రముగా అనునది ఏ ఒక్కనికి తెలియదు. సజీవులైన వారికి తీర్పు ప్రారంభమవుతుంది.

గనుక ఆకాశమును భూమిని సముద్రమును జలధారలను కలుగజేసివవానికే నమస్కారము చేయుడి. ప్రకటన 14:7

ఏ మనుష్యుడును పోపుయు యాజకుడును లేక బోధకుడును పాపమును క్షమించలేడు. మానవుడు ఆరాదింప తగడు. యేసు వానితో సాతానా పొమ్ము - ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రమే సేవింపవలేను అని

వ్రాయబడియున్నాదనెను. మత్తయి 4:10

నేనును తండ్రియును ఏకమైయున్నామని వారితో చెప్పెను. యూదులు ఆయనను కొట్టవలెనని మరల రాళ్ళు చేతపట్టుకొనగా యేసు - తండ్రియెద్దనుండి అనేకమైన మంచి క్రియలను మీకు చూపితిని; వాటిలో ఏ క్రియ నిమిత్తము నన్ను రాళ్ళతో కొట్టుదురని వారినడిగెను. అందుకు యూదులు నీవు మనుష్యుడవై యుండి దేవుడనని చెప్పుకొనుచున్నావు గనుక దేవదూషణ చేసినందుకే నిన్ను రాళ్ళతో కోట్టుదుము గాని మంచి క్రియ చేసినందుకు కాదని ఆయనతో చెప్పిరి. యోహాను 10:30-33.

నీ శ్రమను దరిద్రతను నేనెరుగుదును. అయినను నీవు దనవంతుడవే, తాము యుదలమని చెప్పుకొనుచు, యూదులు కాక సాతాను సమాజపు వారివలన నీకు కలుగు దూషణ నే నెరుగుదును. నీవు పొందబోవు శ్రమలకు భయపడకుము. ప్రకటన 2:9.

మరియు అతడు నాతో ఈలాగు చెప్పెను - ఈ గ్రంథమందున్నప్రవచన వాక్యములకు ముద్రవేయవ లదు; కాలము సమీపమైయున్నది; అన్యాయము చేయువాడు ఇంకను అన్యాయమే చేయనిమ్ము అపవిత్రుడైనవాడు ఇంకను అపవిత్రుడగానే యుండనిమ్ము, పరిశుద్ధుడు ఇంకనూ పరిశుద్ధుడుగానే యుండనిమ్ము, ఇదిగో త్వరగా వచ్చుచున్నాను వానివైని క్రియలచొప్పున ప్రతివానికిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నాయొద్ద ఉన్నది. ప్రకటన 22:10-12.

కుక్కలును, మాత్రింకులును వ్యబిచారులును, నర హంతకులను విగ్రహారాధికులును అబద్ధమును ప్రేమించి జరిగించు ప్రతివాడును వెలుపటనుందురు. ప్రకటన 22:15

వేరొక దూత అనగా రెండవ దూత అతని వెంబడి వచ్చి మహోద్రేకముతో కూడిన తన వ్యభిచార మద్యముతో సమస్త జనులనకు త్రాగించిన ఈ మహాబబులోను కూలిపోయెను కూలిపోయెను అని చెప్పెను. ప్రకటన 14:8.

## బబులోను అనగానేమి?

పాత నిబంధనలోని పేర్లను, స్థలాలను మరియు సంభవాలను ప్రకటన గ్రంథము ఉన్నది ఉన్నట్టుగా తీసుకొని వీటిని నూతన నిబంధన గ్రంథంలో సూచనగా ఉంచియున్నది.

ప్రకటన గ్రంధములో బబులోను పడి పోయిన సంఘాలకు సూచనగా తీసికొనబడి యున్నది.

"మహోద్రేకముతో కూడిన తన వ్యభిచార మధ్యమును సమస్త జనములకు త్రాగనిచ్చినందున" ప్రకటన 14;8

దేవుని ఆలయమందలి పాత్రలలో త్రాగి బెల్శాజరు ధిక్కరించాడు.

"వారు బంగారు వెండి ఇత్తడి యినుము క్ర్ర రాయి అనువాటితో చేసిన దేవతను స్తుతించుచు ద్రాక్షారసము త్రాగుచుండగా" డానియేలు 5:4

బబులోను యెహోవా చేతిలో సర్వ భూ మికి మత్తు కలిగించు బంగారు పాత్రయై యుండెను. దానిచేతి మధ్యమును అన్యజనులు తాగి మత్తిల్లియున్నారు" యిర్మీయ 51:7 బబులోను తప్పుడు మతానికి గురియై యున్నది. ద్రాక్షారసము దానియొక్క సిద్ధాంతములకు చిహ్నమై యున్నది.

"మరియు ఆదూత నాతో ఇలాగు చెప్పెను. ఆ వేశ్య కూర్చున్న చోట నీవు చూచిన జలములు, ప్రజలును, జన సమూహములను, జనములను ఆయా భాషలను మాట్లాడు వారిని సూచించును" ప్రకటన 17:15

భూరాజులు ఎవరితో జారత్వమును జరిగించారు? మరియు భూనివాసులు జారత్వము అను దాని ద్రాక్షారసమును త్రాగి మత్తిల్లిరి?

ఆ స్త్రీ దూమ్రరక్త వర్ణముగల వస్త్రము ధరించుకొని, బంగారముతోను రత్నములతోను ముత్యములతోను అలంకరింపడినదై ఏహ్యమైన కార్యములతోను తాను చేయు చున్న వ్యభిచార సంబంధమయిన అపవిత్ర కార్యములతోను నిండిన యొక సువర్ణ పాత్రను తనచేతపట్టుకుని యుండెను.

దానినొసట దాని పేరు ఈలాగ వ్రాయబడి యుండెను. మర్మమువేశ్యలుకును భూమిలోని ఏహ్యమైన వాటికిని తల్లియైన మహా బబులోను. మరియు ఆ స్త్రీ పరిశుద్ధుల రక్తముచేతను, యేసు యొక్క హత సాక్షులరక్తము చేతను మత్తిల్లియుండుట చూచితిని. ప్రకటన 17:1

ప్రవచనములో ఒక స్త్రీ సంఘమునకు సూచనగా ఉంది, మంచి సంఘానికి మరియు మంచి సంఘాన్ని విడిచిన సంఘానికి కూడా అదిసూచనగా వుంది.

దుర్మార్గపు స్త్రీ (అసత్యపు సంఘము) వేశ్యగా పిలువ బడింది. ప్రకటన 14:4

మంచి స్త్రీ (నిజ సంఘము) కన్య అని పిలువబడింది. ప్రకటన 14:4

భూరాజులు ఆమెతో వ్యభిచరించిరి, భూ నివాసులు ఆమె వ్యభిచార మధ్యములో మత్తులైరి. ప్రకటన 17:2

మంచి స్త్రీ లేక కన్య క్రీస్తును వివాహమాడి యున్నది. 2 కోరింధీ 11:2.

దుర్మార్గపు స్త్రీ ధూమ్ర రక్తవర్ణముగలవస్త్రము ధరించుకొని, బంగారముతోను, మరియు ప్రశస్తమయిన రాళ్లతో పొదగబడి యున్నది.ప్రకటన 17:4 చూడండి

మరియు ఆమె ధరించుకొనుటకు ప్రకాశములను నిర్మలములైన సన్నపునార బట్టలు ఆమె కియ్యబడెను. అవి పరిశుల నీతిక్రియలు. ప్రకటన 19:8

ఏహ్యమైన కార్యములతోను తాను చేయుచున్న వ్యభిచార సంబంధమైన అపవిత్ర కార్యములతోను నిండిన యొక సువర్ణ పాత్రను ఆ దుర్మార్గపు స్త్రితన చేత పట్టుకొని యుండెను. ప్రకటన 17:4

మంచిస్త్రీదేవుని పరిశుద్ధ వాక్యమును భోధించును. ప్రకటన 14:5 చూడండి. "వీరి నోట ఏ అబద్ధమును కనబడలేదు. వీరు అనింద్యులు"

దుర్మార్గపు స్త్రీ మనుష్యుడు చేసిన మత చట్టములకు లోబడి యుండమని ప్రపంచమును బలవంతము చే స్తుంది. ప్రకటన 13:15 చూడండి.

మంచిస్త్రీ లేక సంఘము దేవుని యొక్క ఆజ్ఞలను కాపాడుతుంది. ప్రకటన 14:12 చూడండి.

దుర్మార్గపు స్త్రీ లేక సంఘము దేవుని చేత నాశనము చేయబడుతుంది. ప్రకటన 19:20 చూడండి.

మంచి స్త్రీ లేక సంఘము దేవుని తో ఆ స్పటికపు సముద్రము వొద్ద నిలిచి యుండును. ప్రకటన 15:2 చూడండి.

"అటు తర్వాత మహాధికారముగల వేరొక దూత పరలోకమునుండి దిగివచ్చుట చూచితిని. అతని మహిమ చేత భూమి ప్రకాశించెను. అతడు గొప్ప స్వరముతో అర్భటించి యిట్లనెను-మహాబబులోను కూలిపోయెను. అది దయ్యములకునివాసస్థలము ప్రతి అపవిత్రాత్మకు ఉనికిపట్టును, అపవిత్రమును అసహ్యమునైన ప్రతి పక్షికి ఉనికిపట్టును అయ్యెను.

ఏలయనగా సమస్తమయిన జనములు మహోద్రేకముతో కూడిన దానివ్యభిచార మధ్యమునుత్రాగి పడిపోయిరి. భూరాజులు దానితో వ్యభిచరించిరి.భూలోకమందలి వర్తకులు దాని సుఖభోగముల వలన ధనవంతులైరి.

"మరియు యింకొక స్వరము పరలోకమునుండి ఈలాగుచెప్పగా వింటిని-నా ప్రజలారా మీరు దాని పాపములలో పాలి వారుకాకుండు నట్లును, దనితెగుళ్ళలో ఏదియును మీకు ప్రాప్తించుకుండునట్లు దానిని విడిచి రండి. ప్రకటన 18:1-4 బబులోను నుండి బయటకు రమ్మనుటనగా అసత్యపు సంఘముల నుండి బయటకు రమ్మనుట.

"మరియు వేరొక దూత, అనగా మూడవ దూత వీరి వెంబడి స్వరముతో ఈలాగు చెప్పెను- ఆ క్రూరమృగమునకు గాని దాని ప్రతిమకు గాని యెవడైనను నమస్కారము చేసి, తన నొసటయందేమి చేతిమీద నేమి ఆ ముద్ర వేయిమచుకొనినయెడల" ప్రకటన 14:9

## మృగమునేది సూచించు చున్నది?

ప్రవక్త అయిన దానియేలు దర్శనములను మరియు కలలను కలిగియున్నాడు. మరియు అతడు చూచినదేమనగా "నాలుగు మిక్కిలి గొప్ప జంతువులను' మహాసముద్రములో నుండి పైకెక్కుట.మరియు ఆ జంతువులు ఒక దాని కొకటి భిన్నములై యుండుట".దానియేలు 7:3

బబులోను ప్రపంచాన్ని క్రీస్తుకు పూర్వము 606 నుండి 539 వరకు పరిపాలించియున్నది. "మరియొక జంతువు ... ఎలుగుబంటిని పోలినది. అదియొక పార్శ్వము మీద నుండి తనంతట తాను లేచెను దానియేలు 7:5

ఒక పార్శ్వము మరియొక పార్శ్వముకంటే బలమైనదిగా యుండెను. మాదీయులు పారశీకులు ప్రపంచాన్ని క్రీస్తు పూర్వము 539 నుండి 331 వరకు పరిపాలించారు. పారశీకులు బలముగల వారైయుండిరి చివరకు వారు బలవంతులై పైకి వచ్చారు. "అటు తర్వాత చిరుత పులిని పోలిన" దానియేలు 7:6

గ్రీసు ప్రపంచాన్ని క్రీస్తుకు పూర్వము 331 నుండి 168 వరకు పరిపాలించి యున్నది. "పిమ్మట రాత్రి యందు నాకు దర్శనములు కలిగి నప్పుడు నేను చూచుచుండగా ఘోరమును భయంకరమునగు నాలుగవ జంతువు ఒకటి కనబడెను. అది తనకు ముందుగా నుండిన ఇతర జంతువులకు భిన్నమైనది. అది మహాబల మహత్యములు గలది. దానికి పెద్ద ఇనుప దంతములును పది కొమ్ములు నుండెను. దానియేలు7:7

రోమ్ ప్రపంచాన్ని క్రీ. పూ.168 నుండి క్రీస్తు తర్వాత 538 వరకు పాలించెను. "నేనడిగిన దానికి ఆ పరిచారకుడు ఈలాగున చెప్పెను-ఆ నాలుగవ జంతువు లోకములో తక్కిన మూడు రాజ్యములకు భిన్నమగు నాల్గవ రాజ్యమును సూచించు చున్నది" దానియేలు 7:23

రోమా సామ్రాజ్యము క్రీ.త. 351 మరియు 476 మధ్య 10 రాజ్యములుగా విభజించబడినది

"నేను ఈ కొమ్ములను కనిపెట్టగాఒక చిన్న కొమ్ము వాటి మధ్యన లేచెను.; దానికి స్థలమిచ్చుటకై ఆ కొమ్ములలో మూడు పెరికి వేయబడినవి. ఈ కొమ్ములకు మానవుల కన్నుల వంటి కన్నులును గర్వముగా మాటలాడు నోరును ఉండును" దానియేలు 7:8

ఈ చినకొమ్ము ప్రకటన 14:9 లోఉన్న జంతువు.

## రోమన్ కథొలిక్ మతము

కథొలిక్ సంఘానికి రాజ్యముపై పూర్తి అధికారము రాకముందు పది కొమ్ములలోని మూడు కొమ్ములను తీసివేయవలసి యున్నది.అవి హెరూలి, వ్యాండల్స్ ఏరియనుల రాజ్యములను క్రీ.త 443 ఆఉ/538 ఆఉలో తనసంపూర్ణ స్వాధీనమందుంచుకొని యున్నది. మరియు ఈ సంవత్సరమునుండి భూరాజులను 1260 సంవత్సరములు పరిపాలించవలసియున్నది క్రీ.త 538 నుండి 1798 వరకు.

"ఈ కొమ్ము పరిశుద్ధులతో యుద్ధము చేయుచు వారిని గెలుచునదాయెను.... ఆ రాజు మహోన్నతుని భక్తులను నలుగగొట్టును; అతడు పండుగ కాలములను న్యాయపద్ధతులను విచారణ చేయబునుకోనేను; వారు ఒక కాలము కాలములను అర్ధకాలము అతని వశమున నుంచబడుదురు" దానియేలు 7:21-25.

"వారు నలువది రెండు నెలలు పరిశుద్ధపట్టణమును (నిజమైన సంఘము) కాలితో త్రొక్కుదురు" ప్రకటన 11:2

"ఆ స్త్రీ అరణ్యమునకు పారిపోయెను (నిజమైన సంఘు); అచ్చట వారు వెయ్యిన్ని రెండవందల ఆరువది దినములు ఆమెను పోషింప వలెనని దేవుడామెకు ఒక స్థలము సిద్ధపరచియుండెను". ప్రకటన 12:6

నిజమైన సంఘము రోమన్ కాథలిక్ సంఘము వలన 1260సంవత్సరములు హింసించబడినది, క్రీ.త.538 నుండి 1798 వరకు.

## లక్షల కొలదిగా హతసాక్షులయ్యారు

"రోమన్ కథోలిక్ సంఘము అమాయక ప్రజల రక్తాన్ని ఏ ఇతర సంస్థ ఎప్పుడును ఎక్కడను చిందించని విధముగా చిందించిన విషయము ఇతర ప్రొటస్టెంటు సంఘాలకు తెలిసి యున్నప్పటికి దానిని ప్రశ్నించలేక పోయాయి. దాని ద్వారా హింసించబడిన అనేక జనముల సంఖ్య విషయములో ఒక అవగాహనను కలిగియుండటము అసాధ్యమైన విషయము. మరియు ఆప్రజలు అనుభవించిన హింసను ఇంత అంతయని ఎవరునూ ఊహించలేని రీతిగా ఉంది. . "డబ్ల్యు. ఇ. హెచ్. లీకి రాసిన హిష్టరీ ఆఫ్ ద రైస్ అండ్ ఇన్ప్రయన్స్ ఆఫ్ ద స్పిరిట్ ఆఫ్ రేషనలిజమ్ ఇన్ యూరప్ వాల్యూమ్ 2:32. 1910 ఎడిషన్.

ఇలా చేయటానికి రోమన్ కథోలిక్ సంఘానికి గల హక్కును వివరించే ఒక చక్కని సుదీర్ఘమైన వ్యాసము మంచి వివరణతో కూడిన దానిని కథోలిక్ ఎన్సైక్లోపీడియా వాల్యూమ్ 12:266లో కనుగొనగలము. రోమన్ కథోలిక్ సంఘాలకు వ్యతిరేకమైన విశ్వాసమును కలిగియున్న పదికోట్లకు మించిన ప్రజల్ని రోమన్ కథోలిక్ సంఘము హతసాక్షులనుగా చేసినట్లు చరిత్ర లభించియున్నది.

పోప్ ఇన్నోసెంట్ అనునతడు 1208 సంవత్సరమున ప్రకటించిన క్రైస్తవ యుద్ధము వలన పదిలక్షల వాల్డెన్ సెస్ మరియు ఆల్బిజెనిసెస్ (స్విస్ మరియు ఫ్రెంచ్ ప్రొటెస్టెంట్స్) హతులయ్యారు.

1540 - 1580 వరకు అనగా జెస్యూట్స్ వారి ప్రారంభదశ నుండి తొమ్మిదివందల వేల మంది అనగా తొమ్మిదిలక్షల మంది నాశనము గావించబడియున్నారు. ముప్పది సంవత్సరాలలో జరిగించబడిన విచారణ వలన ఒక లక్ష ఏబదివేల మంది హతమార్చబడి యున్నారు. రోమన్ కథోలిక్ సిద్ధాంతాలకు వ్యతిరేకంగాఉన్న 50,000 మంది ప్రొటెస్టెంట్సను 38 సంవత్సరముల వ్యవధిలో చార్లెస్ 5 అను రాజు చేసిన శాసనము ద్వారా ఊరి వేయబడుటము తలలను నరికించి వేయటము మరియు సజీవంగా దహనము చేయించటము జరిగింది. ఇంకా 18,000 మంది 5 1/2 సంవత్సరాల వ్యవధిలో డ్యూక్ ఆఫ్ ఆల్వా అధికారములో నున్నప్పుడు నాశనము చేయబడియున్నారు. బ్రీఫ్ బైబిల్ రీడింగ్స్ పుట 16

మహాశక్తిమంతుడైన దైవజనుడు జాన్ విక్లిఫ్ గారిని రోమన్ కథోలిక్స్ తృణీకరించి ఆయన్ని అవమానపరి చేందుకు అతడు మరణించిన 40 సంవత్సరాల తరువాత అతడి ఎముకలను త్రవ్వితీసి వాటిని బహిరంగంగా కాల్చివేశారు. జాన్ విక్లిఫ్ గారు తన వ్రాతల ద్వారా రోమన్ కథోలిక్ సంఘములోనున్న అనేక తప్పులను వెలుగులోనికి తొసుకొని వచ్చాడు.

హస్ మరియు జరోమ్ అను భక్తులను సజీవంగా కర్రకు కట్టివేసిమంటలలో కాల్చివేశారు. సత్యమును బోధించుట మానివేయనందుకు రోమన్ కథోలిక్ ఉన్నత మతాధికారి ఆదేశానుసారంగా వారిని మంటలలో హతమార్చారు (వైలీ ఇ 3 చాప్టర్ 17చూడండి)

**పోపును గురించి మార్టిన్ లూథర్ రాశాడు:**"క్రీస్తు ప్రతినిధిని అని చెప్పుకొనుచు ఏ చక్రవర్తి కూడా తనకు సమానుడు కాని విధంగా తనను తాను మహాభయంకరంగా మహిమపర్చుకొని యున్నాడు" ఈ విషయము పేదరికైన యేసు క్రీస్తువలె లేక వినయుడైన పేతురువలె ఉన్నదా? రోమన్ కథోలిక్స్ ఆయన్ని అంటారు. "ఆయన ప్రపంచానికి ప్రభువు" క్రీస్తు అనినదేమనగా "నా రాజ్యము ఈ ప్రపంచానికి సంబంధించినది కాదు." అయితే క్రీస్తు ప్రతినిధినని చెప్పుకొను పోపు తన అధికారమున కంటే ఎక్కువ చేసికొనగలడా? 'డి' అభిగ్నె, 'బి' చాప్టర్ 3

**లూథరను గురించి పోపు వ్రాత తెలియజేసినదేమనగా:**"లూథర్ భక్తిహీనుడు అబద్ధికుడు" అందుకు లూథర్ స్పందించి అనినదేమనగా "మంచి కార్యముల కోసము అలాంటి తప్పుడు అభియోగాలను గురించి నేను ఆనందిస్తున్నాను." నాహృదయమందు నేను ఎంతో స్వేచ్ఛను పొందియున్నట్లుగా నేను భావిస్తున్నాను; ఎందుచేతనంటే పోపు క్రీస్తుకు విరోధియని మరియు అతడి

సింహాసనము సాతాను సింహాసనమేయని చివరకు తెలిసికొని యున్నందుకు" డి, అభిగ్నె, బి 6 చాప్టర్ 9.

## సబ్బాతును వారుప్ప చేయుటానికి చేసిన ప్రయత్నము.

రోమన్ కథోలిక్ సంఘ అధికారి "ఆరాజు మహోన్నతునికి విరోధముగా మాటలాడుచు మహోన్నతుని భక్తులను నలుగగొట్టును, అతడు పండుగ కాలములను న్యాయపద్ధతులను నివారణ చేయబూనుకొనును" దానియేలు 7:25

"దేవుని చట్టములను సహితము మార్చగల, విశదపరచగల మరియు గూడార్థమును తెలియజేయుటకు శక్తియు మరియు గొప్ప అధికారమును కలిగియున్నాడు. దేవుని ధర్మశాస్త్రాన్ని పోపు మార్చివేయగలడు, ఎందుచేతనంటే ఈ అధికారము మానవుల ద్వారా కాక దేవునిద్వారానే ఆయనకు సంక్రమించినది గనుక, మరియు అతడు ఈ ప్రపంచమందు దేవుని ప్రతినిధిగా లేక దేవునికి బదులుగా ఉన్నవాడు; లూసియస్ ఫెర్రారిస్ ప్రోంప్టా బిబియోతెకా, పోపా ఆర్టికల్ 2. అని వారిగ్రంథములో వారే వ్రాసికొన్న విషయాలు.

"ఔను సబ్బాతును ఆదివారమునకు మార్చిన క్రియ రోమన్ కథోలిక్ సంఘము చేసినదేయని ఈ సంఘమే చెబుతుంది. ఆధ్యాత్మికమైన పురోహితపరమైన మరియు మతసంబంధమైన విషయాల మార్పును గురించి ఆసంఘము లేకుండా జరిగేది కాదని ఆసంఘమే చెప్పుకుంటుంది. మరుయు ఈ క్రియ మతపరమైన విషయాలలో పురోహితమైనశక్తికి గుర్తు." జేమ్సు కార్డినల్ గిబ్బన్స్ ఇన్ ఏ లెటర్ టు జె ఎఫ్. స్నైడర్ ఆఫ్ బ్లూమింగ్టన్ నిని నవంబర్ 11, 1895.

ప్రశ్న:ఉపదేశపు పండుగలను స్థాపించడానికి రోమా సంఘానికి శక్తి గలదని చెప్పటానికి ఏదైనా మరొక మార్గమున్నదా?

వారు చెప్పుకునే రీతిగా, ఆసంఘానికి ఆ అధికారము లేకపోతే అది అలా చేసివుండేదికాదు. ఎందుచేతనంటే ఈ మార్పును అనగా సబ్బాతును ఏడవదినమైన శనివారమున ఆచరించే విధానమును వారములో మొదటి దినమైన ఆదివారమునకు మార్చెందుకు లేఖనము ద్వారా ఏఅధికారము లేనప్పటికి అన్ని క్రైస్తవమత శాఖలవారు అంగీకరించారు గనక వారు అలా పనిచేయగలిగారు. ప్రీస్ట్ స్టెపమ్ కీనన్. ఎ డాక్ట్రినల్ కేటహిజమ్ చాప్టర్ 2, 174.

"నేను ఆదివారమును పరిశుద్ధ దినముగా ఆచరించడానికి గల కారణమును బైబిలు నుండి మాత్రమే రుజావు చేయండి. బైబిలులో అలాంటి చట్టమేమి లేదు. అది పరిశుద్ధ కథోలిక్ సంఘము యొక్క చట్టము మాత్రమే. బైబిలు చెప్పేదేమంటే "విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచు కొనుము" అయితే కథోలిక్ సంఘము చేప్పేదేమంటే, దేవుని శక్తి వలన కాదు కాని నేను సబ్బాతును రద్దుచేసి మీకాజ్ఞాపించునదేమనగా వారములో మొదటి దినమును పరిశుద్ధ దినముగా ఆచరించమని. మరియు చూడండి! నాగరికత చెందిన యావత్ ప్రపంచము పరిశుద్ధ రోమన్ కథోలిక్ సంఘమునకు భక్తి పూర్వకమైన విధేయతతో తలవంచుతోంది ప్రీస్ట్ థామస్ ఎన్ రైట్, సి. యస్. యస్. ఆర్. ప్రెసిడెంట్ ఆఫ్ రెడెంప్టోరిస్ట్ కాలేజ్ కన్సాస్, సిటి, ఎమ్. ఒ ఇన్‌లెక్చెర్ యట్ హార్లెండ్, కెన్సాస్, ఫిబ్రవరి18, 1884, అండ్ ఇన్ ద అమెరికన్ సెయింటినల్, రోమన్ కేథలిక్ జర్నల్ ఆఫ్ జూన్ 1893, 173లో భాగము పేర్కొనబడినది.

దేవుని పరిశుద్ధ చట్టాన్ని (ధర్మశాస్త్రాన్ని) ఏమానవుడు మర్పుచేయలేడు, పోపు మాత్రమే చేయగలడని అతడు తలంచుచున్నాడు.

ఏసు చెప్పారు. "ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టివేయ వచ్చితినని తలంచవద్దు, నెరవేర్చుటయే గాని కొట్టివేయుటకు నేను రాలేదు. ఆకాశమును, భూమియు గతించిపోయెననే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరువరకు దాని నుండి యొకపొల్లయినను ఒక సున్నయయినను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను" మత్తయి 5:17, 18.

**పౌలు** వ్రాస్తున్నాడు:మొదట బ్రష్టత్వము సంభవించి నాశన పాత్రుడగు పాపపురుషుడు బయలుపడితేగాని ఆదినము రాదు. ఏది దేవుడనబడునో, ఏది పూజింపబడునో, దానినంతటిని ఎదిరుంచుచు దానికంత టికిపైగా వాడు తన్ను తానే హెచ్చించుకొనుచు, తాను దేవుడనని తన్ను కనపరుచుకొనుచు, దేవుని ఆలయము లో కూర్చుండును గనుక ఏ విధముగానైనను ఎవడును మిమ్మును మోసపరచనియ్య 'కుడి' 2 థెస్‌లో 2:3-4.

పోపు మహా ఘనతగలవాడు. మరియు అతడు సామాన్య మానవుడు కాదు చాలా ఉన్నతమైనవాడుగా హెచ్చించుకొని దేవునివలెను మరియు దేవునికి ప్రతినిధిగా ఉన్నటువంటివాడు. అతడికి ఉన్నటువంటి మహాగొప్ప గౌరవమును బట్టి అతడు (బిషప్పులకు బిషప్పుగా) క్రైస్తవ గురువులకు గురువుగా పిలవబడియున్నాడు. అంతేకాదు అతడు దైవికమగు రాజు, గొప్పచక్రవర్తి మరియు రాజులకు రాజు. అందువలన పోపు మూడువిధాలుగా ఉన్న కిరీటమును అనగా పరలోకమునకు, భూమికి మరియు క్రింది అధికారముగల వారందరికి రాజుగా చూచించు కిరీటముతో, అలంకరింపబడి యున్నాడు' లూసియస్ ఫెర్రారిస్, ప్రొంప్టా బిబ్లియోటెక్సకా, వాల్యూమ్ 6, పుట 29.

"దాని తలలో ఒకదానికి చావుదెబ్బతగిలినట్టుండెను" ప్రకటన 13:3

"ఎవడైనను చెరపట్టవలెనని యున్నయెడల వాడు చెరలోనికి పోవును, ఎవడైనను ఖడ్గముచేత చంపిన యెడల వాడు ఖడ్గముచేత చంపబడవలెను; ఈ విషయములో పరిశుద్ధుల ఓర్పును విశ్వాసమును కనపడును" ప్రకటన 13:10 ఇంతకు ముందే ఈపోపుల అధికారము లేక పరిపాలన ఈ భూమిమీద 1260 సంవత్సరములు సాగుతుందని మనము చూపించబడి యున్నాము. క్రీస్తుకు తర్వాత 538 నుండి 1798 వరకు.

1798 సంవత్సరములో ఫ్రెంచి విప్లవములో భయంకర మగు పరిపాలన కొనసాగింది. మరియు ఫ్రెంచి దేశములో రోమన్ కథోలిక్ మతము ప్రక్కకు పెట్టబడియున్నది. సైన్యాధిపతియైన బెర్తియర్ నాయ కత్వాన సైన్యము రోములోనికి ప్రవేసించి పోపును ఖైదీగా తీసికొని వెళ్లియున్నది. అది 1798 ఫిబ్రవరి 10వ తేదీన జరిగియున్నది. బంధింపబడియున్న పోపు మరుసటి సంవత్సరము ఫ్రెంచి దేశములోని వ్యాలెన్స్‌లో మరణించాడు. కథోలిక్ ఆధిప త్యము మృతిచెందింది అనే గొప్పస్వరము అంతటా ప్రతిధ్వనించింది. పోపుల అధికారమునకు "చావుదెబ్బ" తగిలియున్నది. ప్రకటన 13:3 చూడండి. అయుతే ఆగాయము మాన్పివేయబడవలసియున్నది. అని మనము చెప్పబడియున్నాము. మరియు యావత్ ప్రపంచము ఆ జంతువును గూర్చి ఆశ్చర్యపడే సమయము త్వరలోరానై యున్నది.

1929లో కార్డినల్ గాస్పర్రె ప్రధాని ముస్సోలినిని సెయిరత్ జాన్ లెటరన్ భవనములో అనగా వాటికన్ సంధి జరిగినచోట కలిసికొని తిరిగి పోపునకు వాటికన్ ప్రాంతాన్ని పరిపాలించే రాజ్యాధికారాన్ని హస్తగతము చేయబడినది

అయితే ఆ చావుదెబ్బ పూర్తిగా మాన్పివేయబడ లేదు. ఈచావుదెబ్బ ఏదనగా రోమా సంఘాన్ని ప్రభుత్వ అధీనము నుండి వేరు చేయటు, మరియు ఈ దెబ్బ మానిన తరువాత రోమన్ కథోలిక్ సంఘానికి మరల ప్రజల న్యాయాధికారాలపై అధికారము ఇవ్వబడుతుంది. ఈ మార్పు తీసుకొని రావటానికి అమెరికా దేశము తోడ్పడుతుంది.

"మరియు భూమిలో నుండి మరియొక క్రూరమృగము పైకి వచ్చుట చూచితిని. గొర్రెపిల్ల కొమ్మువంటి రెండుకొమ్ములు

దానికుండెను; అది ఆ మొదటి క్రూరమృగమునకున్న అధికారపు చేష్టలన్నియు దాని యెదుట చేయుచున్నది; మరియు చావుదెబ్బ తగిలి బాగుపడియున్న ఆ మొదటి మృగమునకు భూమియు దానిలో నివసించువారందరును నమస్కారము చేయునట్లు అది బలవంతము చేయుచున్నది" ప్రకటన 13:11, 12.

## మృగము యొక్క ముద్ర

"మరియువేరొక దూత అనగా మూడవ దూత వీరి వెంబడి వచ్చి గొప్ప స్వరములతో ఈలాగు చెప్పెను - ఆ కౄరమృగమునకు గాని దాని ప్రతిమకు గాని యెవడైనను నమస్కారము చేసి, తన నొసటియందేమి చేతిమీదనేమి ఆ ముద్ర యేయించుకొనిన యెడల ఏమియు కలుపబడకుండా దేవుని ఉగ్రత పాత్రలో పోయబడిన దేవుని కోపమను మద్యమును వాడు త్రాగును. పరిశుద్ధ దూతల ఎదుటను గొర్రెపిల్ల ఎదుటను అగ్ని గంధకముల చేత వాడు బాధింపబడును." ప్రకటన 14:9 - 10

మృగముయొక్క ముద్ర అనగా చట్టముద్వారా ఆదివారపు ఆరాధనను ప్రవేశపెట్టటము. ఇది రోమన్ కథోలిక్ సంఘము యొక్క ముద్ర.

కథోలిక్ సంఘము చెబుతుంది "సబ్బాతును ఆదివారమునకు మార్చినది మేమే. . . మరియు ఈ మార్పు వారి పౌరోహిత్యపు హక్కునకు లేక అధికారమునకు గుర్తు అని అంటున్నది" కర్డనల్ గిబ్బన్స్, నవంబర్ 11, 1895.

అమెరికా సంయుక్త రాష్ట్రములు, తిరిగి పోపులకు త్వరలో ప్రజలపై అధికారాన్ని, సంక్రమింపజేస్తాయి.

చావుదెబ్బ తినియు బ్రతికిన ఈ కౄర మృగమునకు ప్రతిమను చేయవలెనని అది భూనివాసులతో చెప్పుచూ, ఆమృగము ఎదుట చేయుటకు తనకియ్యబడిన సూచనల వలన భూనివాసులను మోసపుచ్చుతున్నది. మరియు ఆమృగము యొక్క ప్రతిమకు నమస్కారము చేయని వారిని హతము చేయునట్లును, ఆమృగము యొక్క ప్రతిమకు ప్రాణమిచ్చుటకై దానికి అధికారము ఇయ్యబడెను.

కాగా కొద్దివారుగాని, గొప్పవారుగాని, ధనికులు గాని, దరిద్రులుగాని, స్వతంత్రులుగాని, దాసులుగాని అందరునూ తమ కుడిచేతిమీదనైనను తమనొసటి యందైనను ముద్ర వేయించుకొనునట్లును, ఆముద్ర, అనగా ఆమృగము పేరైనను దాని పేరిట సంఖ్యయైనను గలవాడు తప్ప క్రయ విక్రయములు చేయుటకు మరి యెవరికిని అధికారము లేకుండునట్లును అది వారిని బలవంతము చేయుచున్నది.

"బుద్ధిగలవాడు ఆమృగము యొక్క సంఖ్యను లెక్కింపనిమ్ము అదియొక మనుష్యుని సంఖ్యయే; ఆసంఖ్య ఆరువందల అరువదియారు (666) ఇందులో జ్ఞానము కలదు" ప్రకటన 13:14-18

అమెరికా సంయుక్త రాష్ట్రములు నెమ్మదిగా భూమి నుండి దాదాపు 1798లో పైకి వచ్చినది, అదే సమయములో పోపులు తమ అధికారాన్ని కోల్పోయారు. గొర్రెపిల్లకు వలె ఈ అమెరికా దేశానికి రెండు కొమ్ములున్నాయి - రాజులేని దేశముగాను మరియు పోపులేని సంఘముగను అవతరించింది. మత స్వేచ్ఛను మరియు ప్రజాపాలిత రాజ్యమును గూర్చి ప్రగల్భాలు పలికే దేశంగాను మరియు ప్రతి పౌరుడు ప్రజల విషయాల గురించి మాటలాడే హక్కు గల దేశంగా అవతరించింది. అయితే ఈ గొప్ప దేశము త్వరలో మృగమువలే మాటలాడనైయున్నది.

అమెరికా రాజ్యాంగ శాసనము చెప్పేదేమంటే:"మతమును స్థాపించు విషయములో స్వేచ్ఛను నియంత్రించటానికి గాని మాటలాడే స్వాతంత్ర్యాన్ని కుదించటంలోగాని లేక దేనినైనను ప్రచురించటములో నైనను లేక ప్రజలు శాంతియుతంగా సమావేశపరచటం లోను మరియు ప్రజలకున్న బాధా కరమైన విషయాలు ఏమైనా ఉంటే వాటిని ప్రభుత్వానికి విన్నవించుకొనుటకు ఎలాంటి అభ్యంతర ములను కలుగజేసే చట్టాన్ని అమెరికా పార్లమెంటు రూపొందించదు"

ఈ క్రింద పొందు పర్చబడిన కథోలిక్ సంఘము యొక్క ఆచారములను మరియు అవి ఎప్పుడు ఆరంభించబడిన విషయాలను పరిశీలించండి.

**321** ఆదివారపు చట్టాలు మరియు ఆదివారమును ఆచరించమని ఆదేశించటం
**క్రీ.త.330** మరణించిన వారి కొరకు ప్రార్ధనలు మరియు శిలువ గుర్తు.
**375** దూతలను మరియు మరణించియున్న భక్తులను పూజించడం మరియు విగ్రహాలను ఉపయోగించడం.
**394** ప్రతి దినము అన్యుల ఆచారయుతమయిన ఆరాధనను వేడుకగా జరిపించడం.
**400** బైబిలు ప్రకారము సబ్బాతునాచరించువారిని హింసించుట.
**431** మరియను దేవుని తల్లియని పిలుస్తూ ఉన్నత స్థితిని కలిగించుట.
**450** సబ్బాతు నాచరించువారికి మరణదండనను శాసించుట.
**500** యాజకులు వ్యాత్యాసముగల వస్త్రధారణ
**526** అమితమైన ఉద్రేకము
**593** పాప విమోచన లోకము.
**600** ప్రార్ధన మరియు ఆరాధన లాటిను భాషలో మాత్రమే చేయుట మరియు ప్రార్ధనలు మరియను మరణించిన పరిశుద్ధులను మరియు దూతలను సంబోధించి చేయుట.
**607** పోపునకు బిరుదు లేక యావత్ విశ్వానికి బిషప్‌ని ఉపయోగించుట.
**709** పోపుపాదమును ముద్దు పెట్టుకొనుట.
**750** పోపునకు రాజరికపు అధికారాలు.
**786** సిలువను ఆరాధించుట విగ్రహములను మరియు శవములను ఏముకలను ఆరాధించుట.
**850** పరిశుద్ధ జలము.
**927** మతాధికారుల కళాశాల.
**965** గంటలద్వారా బాప్తిస్మము.
**995** మరణించిన పరిశుద్ధులను పూజార్హుల వరుసలో జేర్చుట.
**998** శుక్రవారము మరియు 40 శ్రమ దినముల యందు ఉపవాసము
**1079** యాజకులను కొనియాడుట.
**1090** జపమాల మరియు పూసలను లెక్కిస్తూ ప్రార్థించుట
**1184** విచారణ.
**1190** పాప పరిహారపత్రికలు అమ్మకము.
**1215** దేవునికి బదులుగా యాజకుని చెవిలో పాపములను ఒప్పుకొనుట.
**1220** రొట్టెను ఆరాధించుట.
**1229** అధికారికంగా అనభిషిక్తులకు బైబిలును నిషేధించుట.
**1251** స్కాపులర్.
**1414** ప్రజలకు యేసు రక్తమునకు సూచన ద్రాక్షరసమును నిశేధించుట.
**1508** పూసల దండలు ధరించి స్తోత్రము చెప్పుట.
**1524** జెస్యూట్ క్రమము స్థాపించుట.
**1545** లేఖనముతో సమానమైన ప్రతిపత్తిని ఆచారములను అధికారికంగా అన్వారితంవ జేయుటను ప్రకటించుట.
**1546** బైబిలునకు అంతమందు కొన్ని గ్రంథాల్ని అధికారికంగా జతపర్చటము.
**1854** పాపరహితుడను అభిప్రాయమును ప్రకటించుట
**1864** పోపుల సిలబస్ ఆఫ్ ఎర్రర్స్ అనుదాని ద్వారా మత స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యమును మనస్సాక్షిని లేక ధర్మాధర్మ విచక్షణను, ప్రచురణను మరియు శాస్త్రపరిశోధనలను ఖండించుట.
**1870** పోపు యొక్క అమోఘత్వము అనగా తప్పుచేయని శక్తిగల వాడని ప్రకటించుట.
**1930** ప్రభుత్వప్రమైన మరియు కథోలిక్ వారికి చెందని పాఠశలలను ఖండించుట లేక నిషేధించుట.
**1950** మరియు కన్యత్వమును లేక పవిత్రతను ప్రకటించుట.
**1965** సంఘనమునకు మరియను తల్లినిగా జేయుట, వీటికి ఇంకా తోడుగా సన్యాసులు, సన్యాసినులు, ఋషులు, సన్యాసి మఠములు, దుఃఖదినములు పరిశుద్ధ వారము, మట్టల ఆదివారము, పరిశుద్ధ జలము, హాల్లోవీన్స్, చేప దినము, కొరడాదెబ్బలు, ధూపములు, పరిశుద్ధ నూనె, పతకము, మంత్రములు ఇంకావెన్నెన్నో.

అబ్రహాము లింకన్ తను గెట్స్‌బర్గ్‌లో చేసిన ప్రసంగములో వ్యక్తము చేసినదేమంటే:"ప్రభుత్వము ప్రజలదని, ప్రజల ద్వారా జరిపించబడేదని మరియు ప్రజల కొరకైన ప్రభుత్వమని"

అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రజలు ప్రజలందరికి మత స్వేచ్ఛను కలిగించే విధముగా వారి రాజ్యాంగ చట్టాన్ని రూపొందించుకున్నారు.

అయితే అమెరికా దేశపు ప్రజలు త్వరలో తమ పార్లమెంటులో ఆ చట్టాన్ని మార్చివేయాలని ఓటు ద్వారా తెలియజేయ నున్నారు. దయ్యములున్నవను మరియు అవి మాటలాడుతాయను వాదము ద్వారా ప్రపంచము మోసగించబడ పోవుచున్నదని బైబులు చెబుతుంది. భయంకరమైన తుఫానులు, భూకంపములు, కరువులు, తెగుళ్లు మరియు నానా విధములగు రోగములు ఉంటాయని బైబిలు తెలియజేయుచున్నది. కాలము గతించుకొలది మరియు కాలము అంతము కానున్న సమయమందు ఇలాంటివన్ని అధికమయినందున దేవుని ప్రజలు నిందించబడుతారు. ఆదివారపు పరిశుద్ధతను అందరు గౌరవించితే తప్ప ఈ ప్రకృతి సంబంధమైన ఘోరవిపత్తులు సంభవిస్తూనే ఉంటాయని దయ్యముల యందు నమ్మకముంచిన వారు మరియు అనేకమంది బోధకులు చెబుతారు. ఆదివారపు చట్టాలు కావాలని ప్రజలు కోరతారు. ఈ విషయములో అమెరికా నాయకత్వము వహిస్తుంది - మరియు ప్రపంచమంతా దానిననుసరిస్తుంది. దాని తలలో ఒకదానికి చావుదెబ్బ తగిలినట్లుండెను; అయితే ఆ చావుదెబ్బ మానిపోయెను గనుక భూజనులందరు మృగము వెంట వెళ్లుచు ఆశ్చర్యపడుచుండిరి" ప్రకటన 13:3.

"చావుదెబ్బతినియు బ్రతికిన ఈ క్రూరమృగమునకు ప్రతిమను చేయవలెనని అది భూనివాసులతో చెప్పుచూ, ఆమృగము ఎదుట చేయుటకు తనకియ్యబడిన సూచనల వలన భూని వాసులను మోసపుచ్చుచున్నది" ప్రకటన 13:14

"మరియు ఆ ఘటసర్పము నోటనుండియు క్రూరమృగము నోటనుండియు అబద్ధ ప్రవక్తనోట నుండియు కప్పల వంటిమూడు అపవిత్రాత్మలు బయలువెడలగా చూచితిని"

"అవి సూచనలు చేయునట్టి దయ్యముల ఆత్మలే; అవి సర్వాధికారియైన దేవుని మహాదినమున అతడు యుద్ధమునకు లోకమంతట ఉన్న రాజులను పోగుచేయ వలెనని దానియొద్దకు బయలువెళ్లి" ప్రకటన 16:13-14

"అయితే కడిదరి దినములలో కొందరు అబద్ధికుల వేషదారణ వలన మోసపరచు ఆత్మలయందు సు దయ్యముల బోధ యందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు. ఆ అబద్ధికులు, వాతవేయబడిన మనస్సాక్షిగలవారై వివాహము నిషేధించుచు, సత్య విషయమై అనుభవజ్ఞానముగల విశ్వాసులు కృతజ్ఞతాస్తుతులు చెల్లించి పుచ్చుకొను నిమిత్తము దేవుడు సృజించిన ఆహార వస్తువులను కొన్నిటిని తినుట మానవలెనని చెప్పుదురు" 1 తిమోతి 4:1-3.

"అంత్య దినములలో అపాయకరమైన కాలములు వచ్చునని తెలిసికొనుము. ఏలయనగా మనుష్యులు స్వార్థప్రియులు ధనాపేక్షులు బింకములాడు వారు అహంకారులు దూషకులు తల్లిదండ్రులకు అవిధేయులు కృతజ్ఞత లేనివారు అపవిత్రులు పైకి భక్తిగల వారివలె ఉండియు దానిశక్తిని ఆశ్రయించని వారునై ఉందురు. ఇట్టి వారికి విముఖుడవై యుండుము." 2 తిమోతి 3:1- 2, 5.

ఈ చట్టానికి సమ్మతించని వారిని జరిమానాతో భయపెట్టుదురు, చెరసాలకు అప్పగించెదరు చివరకు చంపిచేసెదరు.

"మరియు ఆమృగము యొక్క ప్రతిమ మాటలాడునట్లును, ఆమృగము యొక్క ప్రతిమకు నమస్కారము చేయని వారిని హతము చేయునట్లును, ఆమృగము యొక్క ప్రతిమకు ప్రాణమిచ్చుటకై దానికి అధికారము ఇయ్యబడెను" ప్రకటన 14:15

ఈ ఆదివారపు చట్టాలు అమెరికాలో రూపొందించబడ తాయి, అటు తర్వాత ప్రపంచమందున్న అన్ని దేశములు వాటిని పాటిస్తాయి - ఓల్డ్ మెక్సికో, దక్షిణఅమెరికా, ఇండియా, ఆసియా, ఐరోపా, రష్యా, ఆఫ్రికా మరియు సముద్రాలలో ఉన్న దీవులన్ని, ప్రపంచంలో ఉన్న ప్రతివ్యక్తి దేవుని చట్టానికి లోబడాలా లేక మానవుని చట్టానికి లోబడాలో తీర్మానము చేసుకొనవలసి ఉన్నారు.

"భూనివాసులందరూ, అనగా జగదుత్పత్తి మొదలుకొని వధింపబడియున్న గొర్రెపిల్ల యొక్క జీవగ్రంథమందు ఎవరి పేరు వ్రాయబడలేదో వారు ఆమృగమునకు నమస్కారము చేయుదురు". ప్రకటన 13:8

"వారి బాధ సంబంధమైన పొగ యుగయుగములు లేచును; ఆ క్రూర మృగమునకు గాని దాని ప్రతిమకు గాని నమస్కారము చేయువారును, దాని పేరు గల ముద్ర ఎవడైనను వేయించుకొనిన యెడల వాడును రాత్రింబగళ్ళు నెమ్మది లేనివారై యుందురు." ప్రకటన 14:11.

మనము బహుశా ప్రశ్న అడగవచ్చు:రోములోని కథోలిక్ మతమునకు ఇంతశక్తి ఎలా వచ్చియున్నది?

"మరియు పది కొమ్ములును ఏడు తలలను గల యొక క్రూరమృగము సముద్రములో నుండి పైకి వచ్చుట చూచితిని. దాని కొమ్ముల మీద పది కిరీటములును దాని తలల మీద దేవదూషణకరమైన పేళ్లును ఉండెను. నేను చూచిన ఆమృగము చిరుతపులిని పోలియుండెను. దాని పాదములు ఎలుగుబంటి పాదముల వంటివి, దాని నోరు సింహపునోరు వంటిది, దానికి (కథోలిక్ రోము) ఆ ఘటసర్పము (అన్య మతమునకు చెందిన రోము) తన బలమును తన సింహాసనమును గొప్ప అధికారమును ఇచ్చెను. దాని తలలో ఒకదానికి చావుదెబ్బ తగిలినట్లుండెను; అయితే ఆ చావుదెబ్బ మానిపోయెను గనుక భూజనులందరు మృగము వెంట వెళ్లుచు ఆశ్చర్యపడుచుండిరి" ప్రకటన 13:1-3.

"330 సంవత్సరములో ఈరోము సామ్రాజ్యపు ముఖ్యపట్టణమును రోము నుండి కాన్స్టాంటిన్ నోపుల్‌కు మార్చబడిన తరువాత పాశ్చాత్య సంఘము చక్రవర్తి అధికారము నుండి పూర్తి స్వేచ్ఛను పొంది దాని సంస్థను పటిష్ఠపరచుకొనేందుకు స్వేచ్ఛను కలిగి ఉంది. సీజరు సింహాసనము నందు ఆసీనుడైయున్న రోములోని బిషప్ పాశ్చాత్య ప్రపంచంలో మహాగొప్ప వ్యక్తి మరియు అతడు త్వరలో రాజకీయ మరియు ఆధ్యాత్మిక అధికారమును కలిగియుండే వ్యక్తిగా బలవంతము చేయబడతాడు ఎ.సి.ఫ్లిక్, దిరైజ్ ఆఫ్ ది మిడీవర్చల్. పుట 168.

చక్రవర్తి అదృశ్యమైన పిదప రోములో ముఖ్యమైన వ్యక్తిగా అవతరించిన బిషప్ భద్రతలో ఉంచబడేందుకు రోమునకు సంబంధించిన విషయాలను బార్బేరియనులు మరియు ఆర్యులు వదలివెళ్ళిపోయారు.. ఈ విధంగా రోమా సంఘము రోమా ప్రపంచ సామ్రాజ్యముగా తనంతట తానే హెచ్చించుకొని యున్నది. అప్పటి నుండి అది పూర్తిగా నశించిపోకుండా కొనసాగుతూ ఉంది. అయితే కొద్ది మార్పునకు గురైంది. ఇది రోమా సామ్రాజ్యపు కొనసాగింపుగా నున్నందున ఈ కథోలిక్ సంఘము రాజకీయసృష్టిగా ఆ ప్రపంచ సామ్రాజ్యంగా చలామణి అవుతోంది. రాజుగా మరియు పాంటిఫెక్స్ మాగ్జిమస్‌గా మరియు సీజరు చక్రవర్తి తరువాత వానిగా తనను తాను చిత్రించుకున్నాడు.

అడాల్ఫ్‌హార్‌నాక్అఅ, వాట్ ఈజ్ క్రిస్టియానిటీ! 1903 పుటలు 269-270.

ఆదివారమున దేవుని నమ్మకంగా ఆరాధించే క్రైస్తవులు అన్ని సంఘాలతో పాటు రోమన్ కాథోలిక్ సంఘములోనూ కలరు. వారికి అందియున్న వెలుగు వరకు లేక సత్యము వరకు వారు నమ్మకంగా జీవించియున్నారు. వారికి తెలిసి యున్నంత వరకు దేవుకినికి నమ్మకమైన సేవకులు గా ఉన్నారు. వీరు మృగము యొక్క ముద్రను పొందియుండలేద. అయితే ఆదివారము ఆచరణను శాసనముగా ప్రవేశపెట్టబడినప్పుడు ఎవరయితే మానవుని చట్టాన్ని దేవుని చట్టానికి బదులుగా ఆచరిస్తారో అట్టివారు మృగముయొక్క ముద్రను పొందుతారు. అట్టివారు చివరి ఏడు తెగుళ్ళను పొందుతారు. అంతట మొదటి దూత వెలుపలికి వచ్చి తన పాత్రను భూమిమీద కుమ్మరింపగా ఆక్రూరమృగము యొక్క ముద్రగల వారిని దాని ప్రతిమకు నమస్కారము చేయు వారికిని బాధాకరమైన చెడ్డ పుండు పుట్టెను ప్రకటన 16:2

**(Continue with Part 2.)**